# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

మంగళవారం,
డిసెంబర్ 17, 2024

B.K. YADAV FOUNDATION
ONE PERSON CAN MAKE DIFFERENCE


సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


# పోలవరం 2026 అక్టోబరుకే పూర్తవ్వాలి: సీఎం

## ప్రాజెక్టులో ప్రతి పనికీ కాల వ్యవధి.. నిర్దిష్ట కార్యాచరణ ప్రకటన

### జాప్యానికి తావులేకుండా పక్కా ప్రణాళిక

- అనుమతులు, ఇతరత్రా అంశాలపై దృష్టి.. ఇంజనీరింగ్ విభాగానికి అతిపెద్ద బాధ్యత
- 2న డయాఫ్రం వాల్ పనులకు శ్రీకారం.. సమాంతరంగా ఈసీఆర్ఎఫ్ డ్యాం పనులు
- జగన్ పాలనలో ప్రాజెక్టు సర్వనాశనం.. జరిగిన నష్టం అంతా ఇంతా కాదు
- 2019లో మేం మళ్లీ గెలిచి ఉంటే 2021లోనే ప్రాజెక్టు పూర్తయ్యేది
- ఐదేళ్లలో పనులు చేయకపోవడంతో రూ.15 వేల కోట్ల నష్టం
- ప్రాజెక్టు ప్రాముఖ్యమెంతో ప్రధానికి చెప్పి రూ.12,157 కోట్లు సాధించాం: సీఎం
- ప్రాజెక్టు వద్ద పనుల పరిశీలన అధికారులతో సమీక్ష.. దిశానిర్దేశం
- పోలవరం ప్రాజెక్టు ఐకాన్ నిర్మాణంగా సాగాలి. దానిని రాష్ట్ర ప్రజలంతా చూడాలి.



ఏలూరు: పోలవరం ప్రాజెక్టును ఎట్టి పరిస్థితుల్లోనూ 2026 అక్టోబరు నాటికి పూర్తి చేసేలా లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు వెళ్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. కాలంతో పరుగులు తీస్తూ పనులు చేయాలని ఆకాంక్షిస్తున్నామని.. దానికి అనుగుణంగానే నిర్దిష్ట గడువులోగా వాటిని పూర్తి చేయడానికి కార్యాచరణ రూపొందించామని ప్రకటించారు. సోమవారం పోలవరం ప్రాజెక్టు క్షేత్రాన్ని సందర్శించిన ఆయన.. అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించి.. తర్వాత అధికారులతో సమీక్షించారు. పనులు పరుగులు తీయించేలా దిశానిర్దేశం చేశారు. మీడియాతోనూ మాట్లాడారు.పోలవరం ప్రాజెక్టు రాష్ట్ర జీవనాడి అని, ఈ ప్రాజెక్టును నిర్దేశించిన సమయంలోగా పూర్తి చేసేందుకు అంతర్జాతీయ నిపుణుల కమిటీ, కేంద్ర జల సంఘం, పోలవరం ప్రాజెక్టు అథారిటీతో చర్చించామని నిర్మాణ పనులకు దశల వారీగా లక్ష్యాన్ని నిర్దేశించుకుని 2026 నాటికి పూర్తి చేయబోతున్నామని ధీమాగా చెప్పారు. డయాఫ్రం వాల్, ఎర్త్ కమ్ రాక్‌ఫిల్ (ఈసీఆర్ఎఫ్) డ్యాం పనులను సమాంతరంగా చేపట్టవచ్చని నిపుణులు సూచించారని తెలిపారు. దెబ్బతిన్న వాల్ స్థానంలో కొత్త డయాఫ్రం వాల్ పనులు జనవరి 2వ తేదీన మొదలుపెట్టనున్నట్లు చెప్పారు.

2లో

# అమరావతి అంటే పెట్టుబడిదారులకు భయమవుతోంది

- వాళ్లు ఎంత బూస్టప్ ఇవ్వాలని అనుకున్నా సాధ్యం కాదు
- వరదల నుంచి రక్షణ ఉండదని పెట్టుబడిదారులు భావిస్తున్నారు
- మళ్లీ హైదరాబాద్ బాట పడుతున్నారు



హైదరాబాద్: అమరావతి అంటేనే పెట్టుబడిదారులు భయపడే పరిస్థితి వచ్చిందని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వ్యాఖ్యానించారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తొలినాళ్లలో తెలంగాణ పెట్టుబడులు ఆంధ్రకు వెళ్తాయేమోననే అభిప్రాయం

2లో

# లగచర్ల రచ్చ!

## శాసనసభలో చర్చకు బీఆర్ఎస్ పట్టు

- శాసనసభలో చర్చకు బీఆర్ఎస్ పట్టు..
- టూరిజం పాలసీపై లఘు చర్చను అడ్డుకున్న ప్రధాన ప్రతిపక్షం



2లో



# ఏడాదిలో మావోయిస్టులను ఏరివేస్తాం

- వారి వల్లే గ్రామాలు అభివృద్ధి చెందలేదు.. ఇప్పటికైనా లొంగిపోవాలి
- గ్రామాల్లో ఏడాదిలోపు వసతులు కల్పిస్తాం.. ప్రతి పేద కుటుంబానికి ఇల్లు
- మావోయిస్టు నేత హిడ్మా ఇలాకాలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా
- ఛత్తీస్‌గఢ్‌లోని గుండం గ్రామంలో బడి ప్రారంభం.. గ్రామస్థులతో మాటామంతీ
- షా రాకతో భద్రతా బలగాలతో నిండిపోయిన దండకారణ్యం

2లో

# నేడే జమిలి బిల్లు

- కీలక బిల్లు నేపథ్యంలో బీజేపీ ఎంపీలకు విప్
- పార్లమెంటులో ప్రవేశపెట్టి.. వెంటనే జేపీసీకి..
- 2029లో లోక్‌సభ, అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు
- 2034నాటికి జమిలి పరిధిలోకి స్థానిక సంస్థలు
- 2027లో పునర్విభజన, మహిళా రిజర్వేషన్ పూర్తి
- ఏదైనా రాష్ట్రంలో జమిలి సాధ్యం కాకపోతే..?
- రాష్ట్రపతి ఉత్తర్వులతో ఆ అసెంబ్లీకి తర్వాత ఎన్నికలు
- ఈ మేరకు నిర్వహణకు వీలుండేలా బిల్లులో నిబంధన

న్యూఢిల్లీ: జమిలి ఎన్నికలు నిర్వహించేందుకు వీలుగా కేంద్రం రాజ్యాంగ సవరణ బిల్లును మంగళవారం పార్లమెంటులో ప్రవేశపెట్టనుంది. వెంటనే ఈ బిల్లును జేపీసీకి నివేదించాలని కేంద్రం నిర్ణయించింది.

2లో

# కేటీఆర్‌పై 'ఫార్ములా' అస్త్రం!

## ఏసీబీ విచారణ ప్రారంభించాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం

- అర్వింద్‌కుమార్, ఇతర అధికారులపైనా ఏసీబీ విచారణకు నిర్ణయం
- ఈ అంశంలో తక్షణమే ఏసీబీకి లేఖ రాయాలని సీఎస్‌కు ఆదేశం
- దీంతో కేటీఆర్‌ను అరెస్టు చేయవచ్చంటూ తీవ్రస్థాయిలో ఊహాగానాలు
- చట్టం తన పని తాను చేసుకుపోతుందని మంత్రివర్గ భేటీ తర్వాత మంత్రుల వ్యాఖ్యలు
- 'విద్యుత్' కమిషన్ నివేదికకూ ఆమోదం.. నేడో రేపో అసెంబ్లీ ముందుకు..
- భూమిలేని రైతు కూలీలకు ఈ నెల 28 నుంచి రూ. 12 వేల సాయానికి ఓకే



2లో

హైదరాబాద్: మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారకరామారావుపై 'ఫార్ములా%-%ఈ' అస్త్రం ప్రయోగించేందుకు కాంగ్రెస్ సర్కారు సిద్ధమైంది. ఈ వ్యవహారంపై ఏసీబీ విచారణ ప్రారంభించాలని సోమవారం సీఎం రేవంత్ అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ భేటీలో నిర్ణయం తీసుకుంది. దీనిపై తక్షణమే ఏసీబీకి లేఖరాయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని ఆదేశించినట్టు సమాచారం. ఈ పరిణామాల నేపథ్యంలో కేటీఆర్‌ను తక్షణమే అరెస్టు చేస్తారా? అన్న అంశంపై తీవ్రస్థాయిలో ఊహాగానాలు జరుగుతున్నాయి. చట్టం తన పని తాను చేసుకుపోతుందంటూ మంత్రివర్గ భేటీ తర్వాత కొందరు మంత్రులు వ్యాఖ్యలు చేయడం కూడా చర్చనీయాంశంగా మారింది. నిజానికి రాష్ట్రంలో రాజకీయ

2లో



# గ్రూప్-2 ప్రశ్నలపై వివాదం

- పరీక్షల్లో మావోయిస్టులు, ఎన్‌కౌంటర్లపై పది ప్రశ్నలు
- చంద్రబాబు విజన్ 2020 డాక్యుమెంట్ తయారీ సంస్థ ఏది?
- రాయపాటి, లగడపాటి, టి.సుబ్బరామిరెడ్డి కంపెనీలు ఏవీ?
- సమైక్య పాలకుల గురించి అడిగారంటూ విమర్శలు
- ప్రశ్నలు ఏపీపీఎస్సీ కోసమా?: మాజీ మంత్రి హరీశ్‌రావు

# నేడే జమిలి బిల్లు

జమిలి సహా ఇతర బిల్లులు కూడా ప్రవేశపెట్టి ఉభయ సభలను సాధ్యమైనంత త్వరలో వాయిదా వేయాలని భావిస్తున్నట్లు తెలిసింది. కేంద్ర ప్రభుత్వ వర్గాల ప్రకారం.. 2029లో జమిలి ఎన్నికలు జరిపించేందుకు సన్నాహాలు జరుగుతున్నట్లు తెలిసింది. 2029లో లోక్‌సభ, అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు జరుగుతాయని, స్థానిక సంస్థల ఎన్నికలను కూడా జమిలి పరిధిలోకి తీసుకురావడం 2034 నాటికి జరుగుతుందని అధికార వర్గాలు అంటున్నాయి. జమిలి ఎన్నికలకు ప్రధాన అడ్డంకులను కూడా ప్రభుత్వం పరిశీలిస్తోంది. వివిధ రాజకీయ పార్టీలను ఒప్పించి రాజ్యాంగ సవరణలు సాఫీగా జరిగేలా చూడడం ప్రధానమైనది. అలాగే జనాభా లెక్కల సేకరణ, నియోజకవర్గాల పునర్విభజన కూడా ఈలోపు పూర్తి చేయాల్సి ఉంటుంది. వచ్చే ఏడాది జనాభా లెక్కల సేకరణను, 2027 నాటికి నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్ అమలు చేసే నియోజకవర్గాల గుర్తింపును పూర్తిచేయాలని ప్రభుత్వం భావిస్తోంది. కాగా, పార్లమెంటుతో పాటు ఏదైనా రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికలు నిర్వహించలేని పరిస్థితులు ఉంటే?.. అలాంటి సందర్భంలో ఏం చేయాలో నిర్దేశించే నిబంధనను రాజ్యాంగ సవరణ బిల్లులో పొందుపరిచింది. ఆ రాష్ట్ర ఎన్నికలను తర్వాత నిర్వహించేలా రాష్ట్రపతి ఉత్తర్వులు జారీ చేసే వెసులుబాటు కల్పించింది. ఈ మేరకు బిల్లులోని సెక్షన్ 2 సబ్ క్లాజ్ 5లో చేర్చారు. ఈ బిల్లును ప్రవేశపెట్టిన అనంతరం కేంద్రం జేపీసీకి నివేదిస్తుందని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. మంగళవారం సాయంత్రానికి జేపీసీ సభ్యులను ప్రకటించే అవకాశం ఉందని తెలిపాయి. కీలకమైన జమిలి బిల్లు ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో మంగళవారం పార్లమెంటు సమావేశాలకు తప్పనిసరిగా హాజరుకావాలని ఆదేశిస్తూ బీజేపీ లోక్‌సభలో తమ ఎంపీలకు విప్ జారీ చేసింది.

## ఏడాదిలో మావోయిస్టులను ఏరివేస్తాం

చర్ల: ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా గుండం గ్రామంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా సోమవారం పర్యటించారు. మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు హిడ్మా ఇలాకాగా భావించే ప్రాంతంలోని గుండం గ్రామానికి అమిత్ షా ఉదయం 11 గంటలకు హెలికాప్టర్‌లో చేరుకున్నారు. గ్రామంలో కొత్తగా ఏర్పాటు చేసిన పాఠశాలను ప్రారంభించారు. చిన్నారులతో సరదాగా మాట్లాడారు. అనంతరం గ్రామంలో చెట్టు కింద ఏర్పాటు చేసిన సమావేశంలో గ్రామస్థులతో మాట్లాడారు. ఏళ్లు గడుస్తున్నా గ్రామం అభివృద్ధి చెందలేదని, పక్కా ఇళ్లు, రోడ్లు కూడా కనిపించడం లేదని, ఈ పరిస్థితికి మావోయిస్టులే ముఖ్య కారణమని అమిత్ షా అన్నారు. 2026 నాటికి ఛత్తీసగఢ్‌లో మావోయిస్టులు లేకుండా చేస్తామని చెప్పారు. ఇప్పటికైనా మావోయిస్టులు తుపాకులు వీడాలని, లొంగిపోవాలని సూచించారు. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, వచ్చే ఏడాదిలోపు అన్ని గ్రామాల్లో విద్య, వైద్యం, తాగునీరు, రోడ్డు సదుపాయాలు కల్పిస్తామని చెప్పారు. ప్రతీ పేద కుటుంబానికి పక్కా ఇల్లు కట్టిస్తామని హామీ ఇచ్చారు. గ్రామంలో ప్రభుత్వం పాఠశాల ఏర్పాటు చేసిందని, ప్రతీ చిన్నారిని బడికి పంపించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని చెప్పారు. చదువుకుంటేనే కుటుంబం అభివృద్ధి చెందుతుందన్నారు. గ్రామంలో ఎలాంటి సమస్య ఉన్నా పోలీసు క్యాంపులో చెప్పాలని, అన్ని రకాలుగా బలగాలు ఆదుకుంటాయని తెలిపారు. ప్రతీ కుటుంబం ఆధార్, రేషన్ కార్డు, బ్యాంకు ఖాతా తదితర వివరాలను క్యాంపులో నమోదు చేసుకోవాలని సూచించారు. అనంతరం అమిత్ షా సీఆర్పీఎఫ్ అధికారులతో సమావేశమయ్యారు. మావోయిస్టుల కదలికలతో పాటు మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు హిడ్మాపై ఆరా తీసినట్లు తెలుస్తోంది. గుండం గ్రామం, దాని పరిసర ప్రాంతాల గురించి అడిగి తెలుసుకున్నారు. గుండం గ్రామం హిడ్మా సొంత ఊరైన పూవర్తి గ్రామానికి కేవలం 8 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. గుండం, తెర్రం, పూవర్తి గ్రామాలను మావోయిస్టు పార్టీ రాజధానులుగా పిలుస్తారు. గతంలో ఈ ప్రాంతంలోని అడవులపై నుంచి హెలికాప్టర్‌లో వెళ్లాలన్నా భయపడే పరిస్థితి ఉండేది. అలాంటిది నేడు ఆయా గ్రామాలకు బలగాలు రహదారులు ఏర్పాటు చేశాయి. వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. హిడ్మా ప్రాబల్యం ఉన్న ప్రాంతాల్లో పర్యటించి పోలీసు బలగాల్లో ఆత్మస్థైర్యం నింపాలనే లక్ష్యంతోనే అమిత్ షా పర్యటన సాగినట్లు తెలుస్తోంది. ఆయన వెంట ఛత్తీసగఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్‌సాయి, బస్తర్ ఐజీ సుందర్‌రాజ్, ఇతర అధికారులు ఉన్నారు. అమిత్ షా పర్యటన నేపథ్యంలో దండకారణ్యం మొత్తం బలగాలతో నిండిపోయింది.

## గ్రూప్-2 ప్రశ్నలపై వివాదం

హైదరాబాద్: చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు పాలనా వ్యవస్థపై విజన్-2020 డాక్యుమెంట్‌ను తయారు చేసిన అంతర్జాతీయ సంస్థ ఏది..? రాయపాటి సాంబశివరావు, లగడపాటి రాజగోపాల్, టి.సుబ్బరామిరెడ్డి, కావూరి సాంబశివరావుల కంపెనీలు ఏమిటో గుర్తించండి..? ఇవి గ్రూప్-2 పరీక్షలో అడిగిన రెండు ప్రశ్నలు.. ఇలా సమైక్య పాలకులను గుర్తు చేసే పలు ప్రశ్నలను అడగడం వివాదాన్ని రేపింది. ముఖ్యంగా సంబంధం లేని ప్రశ్నలను అడిగారంటూ విమర్శలు వస్తున్నాయి. చంద్రబాబు, ఎన్టీఆర్ పాలన వంటి అంశాలపై అడిగిన ప్రశ్నలు చర్చకు దారితీశాయి. రాష్ట్రంలో ఆదివారం మొదలైన గ్రూపు-2 పరీక్షలు.. సోమవారం నాటితో ప్రశాంతంగా ముగిశాయి. రెండు రోజుల పాటు మొత్తం నాలుగు పేపర్లకు సంబంధించిన పరీక్షలను నిర్వహించారు. ఈ పరీక్షలకు మొత్తం 45.57 శాతం మంది అభ్యర్థులు హాజరయ్యారు. గ్రూపు-2 పోస్టులకు మొత్తం 5,51,855 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, ఇందులో 2,51,486 మంది పరీక్షలు రాశారు. ఎకానమీలో రాష్ట్ర, కేంద్ర బడ్జెట్‌లపై, వివిధ పథకాలపై ప్రశ్నలను ఇచ్చారు. రెవెన్యూ లోటు, వివిధ జిల్లాల ర్యాంకులపై ప్రశ్నలను అడిగారు. అలాగే.. వివిధ సర్వేలు, పలు పంటలు, జనాభా లెక్కలపై కూడా ప్రశ్నలను ఇచ్చారు. రైతు బంధు, రైతు బీమా, ఆసరా పింఛన్లు, మహాలక్ష్మి వంటి పథకాలపై కూడా ప్రశ్నలను ఇచ్చారు. అభ్యర్థులకు అనేక అంశాల్లో పూర్తి అవగాహన ఉంటే తప్ప సమాధానాలు రాయలేని ప్రశ్నలు చాలా ఉన్నాయని పోటీ పరీక్షల నిపుణులు చెబుతున్నారు.

**గద్దర్, విమలక్క గేయాలపై..**

తెలంగాణ ఉద్యమ చరిత్రపై ముఖ్యంగా తొలి దశ, మలిదశ ఉద్యమాలు, వివిధ కమిటీలు, పలువురు ఉద్యమకారులు, సంస్థలు, పార్టీల గురించి పలు ప్రశ్నలు అడిగారు. గద్దర్, విమలక్క గేయాలపై, ప్రొఫెసర్ జయశంకర్‌లపై కూడా కొన్ని ప్రశ్నలు వచ్చాయి. తెలంగాణ తల్లి పాత రూపానికి సంబంధించి ఓ ప్రశ్నను అడిగారు. తెలంగాణ తల్లికి సంబంధించి ఏది సరికాదో గుర్తించండి అంటూ.. 'ఈమె గద్వాల, పోచంపల్లి చీరలను పోలిన చీరలో ఉంది. తెలంగాణ తల్లి విగ్రహ కిరీటం, వడ్డాణంలో కోహినూరు, జాకబ్ వజ్రాలను కూర్చినారు. ఈమె ఒక చేతిలో బోనం పట్టుకుంది. ఈమె పాదాల మెట్టెలు కరీంనగర్ ఫిలిగ్రీ వెండితో తయారు చేశారు' అంటూ ఆప్షన్లను ఇచ్చారు. 'చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు అదిలాబాద్ జిల్లాను దత్తతకు తీసుకుని అక్కడ నీటిపారుదల

# లగచర్ల రచ్చ!

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్: 'లగచర్ల'ఘటనపై సోమవారం శాసనసభ అట్టుడికింది. ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ సభ్యుల నిరసనలు, నినాదాలతో హోరెత్తింది. 'రాష్ట్రంలో పర్యాటక విధానం'అంశంపై మంత్రి జూపల్లి కృష్ణారావు లఘుచర్చను ప్రారంభించగానే బీఆర్ఎస్ సభ్యులంతా లేచి.. 'లగచర్ల'రైతుల నిర్బంధం, అరెస్టులపై చర్చించాలని పట్టుబట్టారు. స్పీకర్ అంగీకరించకపోవడంతో ప్లకార్డులను ప్రదర్శిస్తూ, నినాదాలు చేశారు. వెల్‌లోకి దూసుకొచ్చి నిరసన తెలిపారు. అధికార పక్షం నుంచి డిప్యూటీ సీఎం భట్టి, శాసనసభా వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు లేచి బీఆర్ఎస్ సభ్యుల తీరును తీవ్రంగా తప్పుబట్టారు. అయినా బీఆర్ఎస్ సభ్యులు నిరసన కొనసాగించారు. ఈ గందరగోళంలో సభను కొనసాగించలేక మంగళవారం ఉదయం 10 గంటలకు వాయిదా వేస్తున్నట్టు స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ప్రకటించారు. వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం లగచర్లలో ఫార్మా విలేజీ భూసేకరణను ప్రతిఘటించిన రైతులను నిర్బంధించిన ఘటనపై చర్చించాలంటూ టి.హరీశ్‌రావు, ఇతర బీఆర్ఎస్ సభ్యులు ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని తిరస్కరిస్తున్నట్టు ప్రశ్నోత్తరాలు ముగిసిన తర్వాత స్పీకర్ ప్రసాద్‌కుమార్ ప్రకటించారు. దీనితో పార్టీ సభ్యులంతా నిలబడి ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన తెలిపారు. 'ఇదేమి రాజ్యం.. ఇదేమి రాజ్యం..దోపిడీ రాజ్యం.. దొంగల రాజ్యం.. నహీ చలేగా.. తానా షాహీ నహీ చలేగా..'అని నినాదాలు చేశారు. దీనితో సభను కొద్దిసేపు వాయిదా వేస్తున్నట్టు స్పీకర్ ప్రకటించారు.

**వెనక్కి తగ్గని బీఆర్ఎస్ సభ్యులు**

సభ తిరిగి ప్రారంభం కాగానే బీఆర్ఎస్ సభ్యులు తమ నిరసన కొనసాగించారు. ఈ గందరగోళం మధ్యే పర్యాటక విధానంపై లఘు చర్చను ప్రారంభించాలని మంత్రి జూపల్లి కృష్ణారావుకు స్పీకర్ సూచించారు. కానీ బీఆర్ఎస్ సభ్యులు నినాదాలతో గందరగోళ వాతావరణం నెలకొంది. దీనిపై స్పీకర్ కల్పించుకుని... బీఆర్ఎస్ సభ్యులు ప్లకార్డులను అప్పగించి ఎవరి స్థానాల్లో వారు కూర్చుంటే హరీశ్‌రావుకు మాట్లాడే అవకాశం ఇస్తామని చెప్పారు. అయితే ముందు మాట్లాడేందుకు అవకాశమిస్తే ప్లకార్డులను అప్పగిస్తామని హరీశ్‌రావు బదులిచ్చారు. స్పీకర్ అవకాశం ఇవ్వకపోవడంతో నిరసనను కొనసాగించారు.

**శ్రీధర్‌బాబు, భట్టి కల్పించుకున్నా..**

బీఆర్ఎస్ సభ్యుల ఆందోళనను స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌తోపాటు శాసనసభా వ్యవహారాల మంత్రి డి.శ్రీధర్‌బాబు, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తీవ్ర స్థాయిలో తప్పుబట్టారు. అందరం కలిసి రూల్స్ బుక్ తయారు చేసుకున్నామని, సభలో ప్లకార్డులు ప్రదర్శించడం, నినాదాలు చేయడం దానికి విరుద్ధమని స్పీకర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ సభ్యులు ప్రశాంతంగా కూర్చోవాలని పలుమార్లు విజ్ఞప్తి చేశారు. ఇక సభలో ప్లకార్డులు, కరపత్రాలు ప్రదర్శించరాదని నిబంధనలు ఉన్నాయని, శాసనసభా వ్యవహారాల మంత్రిగా సుదీర్ఘకాలం పనిచేసిన హరీశ్‌రావుకు అది బాగా తెలుసని మంత్రి డి.శ్రీధర్‌బాబు వ్యాఖ్యానించారు. అసెంబ్లీ కార్యకలాపాలపై ప్రతిరోజూ బులెటిన్ ఇస్తారని, వాటి ప్రకారమే సభ నడుస్తుందని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ సభ్యులు లేవనెత్తిన ప్రతి అంశంపై ప్రభుత్వం సమాధానమిస్తుందని హామీ ఇచ్చారు. ఇక సభ గౌరవాన్ని పరిరక్షించాలని... పర్యాటక విధానంపై మంత్రి మాట్లాడుతుంటే బీఆర్ఎస్ సభ్యులు బాధ్యతారాహితంగా వ్యవహరించడం సరికాదని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. కానీ బీఆర్ఎస్ సభ్యులు నిరసన కొనసాగించారు. 'రైతులకు కరెంట్ షాకులా?.. రైతులకు బేడీలా..? సిగ్గు సిగ్గు'అంటూ నినాదాలు చేశారు. బీఆర్ఎస్ సభ్యుల ఆందోళన కొనసాగుతుండగానే మంత్రి జూపల్లి కృష్ణారావు కాసేపు ప్రసంగించారు.

# పోలవరం 2026 అక్టోబరుకే పూర్తవ్వాలి: సీఎం

అందుకు అవసరమైన యంత్ర సామగ్రిని ఇంజనీరింగ్ అధికారులు సిద్ధం చేస్తున్నారన్నారు. వాల్ నిర్మాణం 2026 మార్చి నాటికి పూర్తి చేస్తామని తెలిపారు. 2014-19 మధ్య తమ ప్రభుత్వ కాలంలో 72 శాతం పనులు పూర్తి చేశామని, గత ప్రభుత్వం కేవలం 3.84 శాతం మాత్రమే పూర్తి చేసిందన్నారు. గత ప్రభుత్వ తప్పిదాల కారణంగా ప్రాజెక్టుకు జరిగిన నష్టం అంతా ఇంతా కాదని దుయ్యబట్టారు. రూ.2,400 కోట్ల నష్టం జరిగిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆంధ్ర రాష్ట్రానికి పోలవరం ప్రాజెక్టు ప్రాముఖ్యతను ప్రధాని మోదీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు తెలియజేసి మొదటి దశ నిర్మాణానికి రూ.12,157 కోట్లు సాధించామన్నారు. గత ఐదేళ్లలో ప్రాజెక్టు పనులు చేయకపోవడం వల్ల రూ.15 వేల కోట్ల నష్టం వచ్చిందని చెప్పారు. ప్రాజెక్టు పూర్తయితే ఆ లాభం కూడా వచ్చి ఉండేదని, అది కూడా నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. 'అప్పట్లో డయాఫ్రం వాల్ రూ.440 కోట్లతో పూర్తి చేస్తే ప్రస్తుతం అది 990 కోట్లు ఖర్చు కానుంది. శాండ్ ఫిల్లింగ్‌కు రూ.350 కోట్లు అవుతుంది. కేంద్రం నుంచి రూ.8,242 కోట్లు వస్తే అందులో రూ.2,342 కోట్లు దారి మళ్లించారు. ఇప్పటివరకు ప్రాజెక్టు నిర్మాణ పనులు 76.79 శాతం పూర్తయ్యాయి. ప్రాజెక్టు నిర్మాణంపై నిపుణులతో వర్క్‌షాపు కూడా నిర్వహించాం' అని తెలిపారు. డిజైన్ల ఆమోదం, అనుమతులు, ఇతరత్రా అవసరాలపై ముందుచూపుతో వ్యవహరించాలని స్పష్టంచేశారు. నిర్దిష్ట కార్యాచరణ ప్రకటన ద్వారా పనులు శరవేగంగా పూర్తిచేసే అతిపెద్ద బాధ్యతను ఇంజనీరింగ్ అధికారులకు అప్పగించారు గైడ్‌బండ్ కుంగడానికి, నష్టం జరగడానికి కారణమైన వారిపై చర్యలు తీసుకుంటారా అని ప్రశ్నించగా.. గత ప్రభుత్వం నష్టం చేసి ఇప్పటికీ బుకాయిస్తూనే ఉందని, డయాఫ్రం వాల్ అంటే తెలియని వ్యక్తులు నాటి ప్రభుత్వంలో ఉన్నారని ముఖ్యమంత్రి ఎద్దేవా చేశారు. గత పాలకులకు ప్రజలు తగిన శిక్ష విధించారని.. 11 సీట్లే ఇచ్చారని చెప్పారు. కానీ ప్రాజెక్టు పూర్తిగాకపోవడం వల్ల జరిగిన నష్టాన్ని రికవరీ చేయలేం కదా అని వ్యాఖ్యానించారు. సీఎం ఇంకా ఏమన్నారంటే..



**రివర్స్ టెండరింగ్‌తో..**

పోలవరం రాష్ట్రానికి జీవనాడి. దానిని పూర్తి చేయాలన్న తలంపుతో 30 సార్లు పోలవరం వచ్చాను. 80 సార్లు వర్చువల్‌గా సమీక్షించా. అటువంటి ప్రాజెక్టును వైసీపీ సర్వనాశనం చేసింది. రివర్స్ టెండరింగ్ పేరుతో నాటి సీఎం జగన్ అప్పటి కాంట్రాక్టరుకు నోటీసులిచ్చి బయటకు పంపేశారు. అవినీతి, కుట్ర, అనుభవరాహిత్యంతో ప్రాజెక్టు పనులన్నీ నాశనం చేశారు. 2020లో కాఫర్‌డ్యాం గ్యాప్‌ను పూడ్చకపోవడంతో భారీ వరదకు డయాఫ్రం వాల్ దెబ్బతింది. 2019లో మేం తిరిగి అధికారంలోకి వచ్చి ఉంటే 2021 నాటికే పోలవరం పూర్తయ్యేది. ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత పోలవరం, అమరావతి రాష్ట్రానికి రెండు కళ్లుగా మారాయి. వాటిని జగన్ ప్రభుత్వం పొడిచేసి నాశనం చేసింది. పోలవరం ఎత్తు తగ్గించాలని కేంద్రానికి ఎవరు లేఖలు రాశారు.. ఎవరు ఒప్పుకొన్నారు..? సిగ్గులేకుండా ఇప్పటికీ మాట్లాడుతున్నారు. నీచ రాజకీయాలకు పాల్పడుతున్నారు.

# కేటీఆర్‌పై 'ఫార్ములా' అస్త్రం!

(మొదటి పేజీ తరువాయి)

బాంబులు పేలుతాయని గతంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రకటించిన సమయంలోనే.. 'ఫార్ములా%-%ఈ' రేసు వ్యవహారంలో కేటీఆర్‌ను అరెస్టు చేయవచ్చంటూ ప్రచారం జరిగింది. సోమవారం సాయంత్రం అసెంబ్లీ కమిటీ హాల్‌లో రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించి కీలక నిర్ణయాలు తీసుకున్నట్టు తెలిసింది. 'ఫార్ములా%-%ఈ' కార్ రేసింగ్ వ్యవహారంలో కేటీఆర్‌పై విచారణ చేపట్టేందుకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన నేపథ్యంలో తదుపరి కార్యాచరణపై రాష్ట్ర మంత్రివర్గం సుదీర్ఘంగా చర్చించినట్టు తెలిసింది. ఈ క్రమంలోనే ఏసీబీ విచారణ ప్రారంభించాలని నిర్ణయించినట్టు విశ్వసనీయ సమాచారం. అయితే ఈ అంశంపై సూటిగా స్పందించేందుకు ప్రభుత్వ వర్గాలు నిరాకరించాయి. 'విదేశీ కంపెనీలైన ఫార్ములా%-%ఈ ఆపరేషన్స్ (ఎఫ్ఈఓ), ఏస్ నెక్స్ట్ జెన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలకు నేరుగా ప్రభుత్వ నిధులను చెల్లించే విషయంలో నిర్ణయాధికారం నాటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్‌కు, ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్‌కు ఉందా? రిజర్వు బ్యాంకు అనుమతి లేకుండా విదేశీ కంపెనీలకు నేరుగా ప్రభుత్వ నిధులను చెల్లించవచ్చా? ఈ విషయంలో నిబంధనల ఉల్లంఘన ఏమైనా జరిగిందా? అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన తర్వాత ఈ ఒప్పందం ఎలా చేసుకుంటారు?' అనే అంశాలపై ఏసీబీ విచారణ జరపాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు తెలిసింది.

భారీగా డబ్బులు చేతులు మారాయని..

ఫార్ములా%-%ఈ కార్ల రేసులో అవకతవకలు జరిగాయని.. భారీగా డబ్బులు చేతులు మారాయని మంత్రివర్గం అనుమానాలు వ్యక్తం చేసినట్టు తెలిసింది. ఆ క్రీడల నిర్వహణతో రాష్ట్రానికి రూ.7 వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయని ఇటీవల కేటీఆర్ పేర్కొన్న నేపథ్యంలో... ఈ విషయాలను ఆయన ఏసీబీకి చెప్పుకోవాలని కీలక మంత్రి ఒకరు పేర్కొన్నారు. కేటీఆర్ అరెస్టు భయంతోనే ఇంటి దగ్గర కాపలా పెట్టుకున్నారని, కేంద్రంలోని పెద్దలను కలిసేందుకు ఢిల్లీకి వెళ్లారని ఆరోపించారు. ఎవరినో అరెస్టు చేస్తే రాష్ట్రం అగ్నిగుండంగా మారుతుందా?, బీఆర్ఎస్ నేతలు అహంకారంతో మాట్లాడుతున్నారని వ్యాఖ్యానించారు.

అధికారులు కూడా విచారణ ఎదుర్కోవాల్సిందే!

'ఫార్ములా%-%ఈ' కారు రేసింగ్ వ్యవహారంలో కేటీఆర్‌తోపాటు ఐఏఎస్ అధికారి అరవింద్‌కుమార్, ఇతర అధికారులు విచారణ ఎదుర్కోవాల్సిందేనని కీలక మంత్రి ఒకరు పేర్కొన్నారు. అరవింద్‌కుమార్ విచారణకు కేంద్ర సిబ్బంది, శిక్షణ శాఖ (డీఓపీటీ) అనుమతి అవసరం లేదని.. సీఎస్ అనుమతిస్తే సరిపోతుందని తెలిపారు. అధికారిపై నేరారోపణలు నమోదు చేసే సమయంలోనే డీఓపీటీ అనుమతి అవసరమని వెల్లడించారు. ఫార్ములా%-%ఈ ఆపరేషన్స్ (ఎఫ్ఈఓ), ఏస్ నెక్స్ట్ జెన్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలపై సైతం ఏసీబీ విచారణ చేపడుతుందని, వాటికి కూడా నోటీసులు ఇస్తుందని పేర్కొన్నారు. కేటీఆర్ మౌఖిక ఆదేశాలతోనే ఆ రెండు కంపెనీలకు నిధులు చెల్లించినట్టు అరవింద్‌కుమార్ ఇప్పటికే తెలిపారని గుర్తు చేశారు.

**కీలక నిర్ణయాలు.. అసెంబ్లీలోనే ప్రకటన**

సీఎం రేవంత్ అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నా అధికారికంగా వెల్లడించలేదు. వీటిపై అసెంబ్లీలోనే ప్రకటన చేయనున్నట్టు తెలిసింది. ఛత్తీస్‌గఢ్ విద్యుత్ కొనుగోలు ఒప్పందం, యాదాద్రి, భద్రాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రాల నిర్మాణంలో అవకతవకలపై వేసిన జస్టిస్ మదన్ బి.లోకూర్ కమిషన్ సమర్పించిన నివేదికపై మంత్రివర్గం చర్చించి ఆమోదించినట్టు సమాచారం. ఈ నివేదికను శాసనసభలో ప్రవేశపెట్టి విస్తృతంగా చర్చించాలని నిర్ణయించినట్టు తెలిసింది. రెవెన్యూ శాఖ ప్రక్షాళన కోసం కొత్తగా తెచ్చిన రికార్డ్ ఆఫ్ రైట్స్(ఆర్ఓఆర్) బిల్లుతోపాటు పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లు, విశ్వవిద్యాలయాల బిల్లులు, జీఎస్టీ చట్ట సవరణ బిల్లులను కూడా కేబినెట్ ఆమోదించినట్టు సమాచారం.

## అమరావతి అంటే పెట్టుబడిదారులకు భయమవుతోంది

ఉండేదని, ఇటీవల అమరావతిలో సంభవించిన వరదలతో ఆ భావన పోయిందన్నారు. పొంగులేటి సోమవారం అసెంబ్లీ లాబీల్లో విలేకరులతో ఇష్టాగోష్టి మాట్లాడుతూ.. తెలంగాణ రియల్ ఎస్టేట్ రంగం క్రమంగా పుంజుకుంటోందన్నారు. సెప్టెంబర్‌తో పోలిస్తే నవంబర్‌లో, నవంబర్‌తో పోలిస్తే డిసెంబర్‌లో కొంత పురోగతి కనిపిస్తోందని, రిజిస్ట్రేషన్ల శాఖ ఆదాయం కూడా పెరుగుతోందని చెప్పారు. పెట్టుబడులు ఆంధ్రకు వెళ్లే అవకాశముందా అని విలేకరులు ప్రశ్నించగా... పెట్టుబడిదారులంతా తిరిగి హైదరాబాద్ బాట పడుతున్నారని, కొందరు బెంగళూరు వైపు చూస్తున్నారని చెప్పారు. 'అమరావతిలో ఇటీవల వచ్చిన వరదలతో సీన్ మారిపోయింది. వాళ్లు ఎంత బూస్టప్ ఇవ్వాలనుకున్నా సాధ్యం కావడం లేదు. ఎలాంటి చర్యలు తీసుకున్నా వరదల నుంచి రక్షణ ఉండదని పెట్టుబడిదారులు భావిస్తున్నారు'అని వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రజల్లో హైడ్రా పట్ల భయం పోయిందని, మొదట్లో తప్పుడు ప్రచారం వల్ల కొంత వేరే అభిప్రాయం ఉన్నా.. ఇప్పుడు ప్రజలకు నిజం తెలిసిపోయిందన్నారు. సంక్రాంతికి రైతు భరోసా తప్పకుండా ఇస్తామని చెప్పిన పొంగులేటి.. రాష్ట్రంలో భూమిలేని నిరుపేదలకు రూ.12వేలను రెండు దఫాల్లో ఇస్తామని చెప్పారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని 15 లక్షల కుటుంబాలకు లబ్ధి కలుగుతుందని, ఇందుకోసం విడతకు రూ.1000 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేస్తున్నామన్నారు. గత ప్రభుత్వ హయాంలో రూ.7 లక్షల కోట్లు అప్పు వాస్తవమని, ఈ విషయంలో చర్చ నుంచి తప్పించుకునేందుకు బీఆర్ఎస్ గొడవ చేయాలని చూస్తోందన్నారు. కార్పొరేషన్ల ద్వారా తీసుకునే అప్పులు లెక్కలోకి రావా అని ప్రశ్నించారు. అసలు కార్పొరేషన్ల నుంచి ఒక్క రూపాయి అయినా ఆదాయం వచ్చే పరిస్థితి ఉందా అని వ్యాఖ్యానించారు. సినీ పరిశ్రమను తమ ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, సినిమా వాళ్లు, జర్నలిస్టులు, ప్రజలందరూ తమకు సమానమేనని అన్నారు. శాసనసభలో ఎవరి పాత్ర వారు పోషించాల్సిందేనని, భట్టిపై ప్రివిలేజ్ తీర్మానం ఇవ్వడం బీఆర్ఎస్ హక్కు అని చెప్పారు. కేసీఆర్ అసెంబ్లీకి రావాలని తాను వ్యక్తిగతంగా కోరుకుంటున్నానని, ఆయన అసెంబ్లీలో ఉన్నప్పుడు మంత్రి హోదాలో చర్చలో మాట్లాడాలని తనకు కూడా కోరికగా ఉందని పొంగులేటి చెప్పారు.



## పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ధనుర్మాస ఉత్సవాలు

మిర్యాలగూడ డిసెంబర్ 16:-( వార్త మిర్రర్) శ్రీ అలివేలు మంగా పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం హౌసింగ్ బోర్డులో సోమవారం అంగరంగ వైభవంగా ప్రారంభమైన శ్రీ గోదాదేవి ( ఆండాళ్) ధనుర్మాస ఉత్సవాలు మహిమాన్విత ఈ దేవాలయం 25 సంవత్సరాలు పూర్తిచేసుకుని రజితోత్సవ వేడుకలకు సిద్ధమైంది. ఉత్సవాల్లో ఆలయ కమిటీ అధ్యక్షులు సూదిని వెంకటరెడ్డి, ఉపాధ్యక్షులు చెన్నూరు వేణుగోపాలరావు, గోదాటి నాగలక్ష్మి, ప్రధాన కార్యదర్శి కన్నెగుండ్ల రంగయ్య, సహాయ కార్యదర్శి శ్రీ పి.శ్రీనివాస్, తీగల రమాదేవి, కార్యనిర్వహణ కార్యదర్శి కాసుల సత్యమ్, కోశాధికారి శ్రీనవాసు, కమిటి సభ్యులు గార్లపాటి శ్రీరాంరెడ్డి, చిల్లంచర్ల వెంకటేశ్వర్లు, కాకునూరి రోశమ్మ, సువర్ణ లక్ష్మి, మన్నెం విజయలక్ష్మి, అర్చకులు శ్రీ కారంపూడి రాఘవాచార్యులు, శ్రీ కమలకుమార్, శ్రీ సింహాద్రిలు పాల్గొన్నారు.

### డిసెంబర్ 18 న శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 16

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 18 నుండి 20వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ మరియు పురోహితులు వేణుగోపాలస్వామి, శ్రీకాంత్ తెలిపారు. 18వ తేదీ బుధవారం సాయంత్రం పుణ్యావచణ%శీ%, 19వ తేదీ గురువారం ఉదయం మరియు సాయంత్రం హోమము, 20వ తేదీ శుక్రవారం రోజు ఉదయము హోమము మధ్యాహ్నం 11 గంటలకు స్వామి వారి కళ్యాణము అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించబడును అని, ఇట్టి కార్యక్రమానికి సహాయ, సహకారాలు అందించేవారు పురోహితులు శ్రీకాంత్ ఫోన్ నెంబర్ 99082 41835,వేణుగోపాలస్వామి ఫోన్ నెంబర్ 99495 94377 లను సంప్రదించాలని కోరారు. వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆలయ అభివృద్ధి కమిటీ వారు కోరారు.



## ఆత్మరక్షణకు కరాటే అవసరం

### -ప్రగతి ప్రిన్సిపాల్ బాలె శేఖర్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 16జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ కేంద్రంలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో మూడో తరగతి చదువుతున్న కడకుంట్ల సాత్విక్, హైదరాబాదులోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో కుంగ్ ఫు డో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఐదవ జాతీయ కుంగ్ ఫు ఛాంపియన్ షిప్ లో పాల్గొని బ్రౌన్జ్ మెడల్ సాధించగా, సోమవారం రోజు ప్రగతి పాఠశాల యాజమాన్యం విద్యార్థిని మెమొంటోతో సత్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బాలె శేఖర్ మాట్లాడుతూ...ఆత్మరక్షణ అనేది సమాజంలో ప్రతి వ్యక్తికి అవసరమని, ఈ నేపథ్యంలో కుంగ్ ఫు, కరాటే వంటి ఆత్మరక్షణ కళలు ఎంతో ప్రాధాన్యం సంతరించుకున్నాయనీ, ఈ విద్యార్థి కేవలం కుంగ్ ఫు మాత్రమే కాదు, తన వ్యక్తిత్వాన్ని కూడా మెరుగుపరచుకున్నాడని, ఇది మిగతా విద్యార్థులకు ఒక ప్రేరణగా నిలుస్తుందని అన్నారు. ఇతని విజయంతో ప్రేరణ పొందిన పాఠశాల మిగతా విద్యార్థులు కూడా ఆత్మరక్షణ కళలు నేర్చుకునే దిశగా ఆసక్తి చూపాలని, కుంగ్ ఫు వంటి కళలు కేవలం శారీరక శక్తిని పెంచడమే కాకుండా, మానసిక స్థైర్యాన్ని కూడా పెంపొందిస్తాయని, విద్యార్థుల అభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు మరింత మేలుచేసే అవకాశముందని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థి ని కరాటే మాస్టర్లు ప్రభాకర్, ప్రవీణ్, తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ నిఖిల్ కుమార్, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఘనంగా తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డా,గాదరి కిషోర్ కుమార్ జన్మదిన వేడుకలు

### జననేతకు జన్మదిన శుభాకాంక్షలు వెల్లువ

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డా, గాదరి కిషోర్ కుమార్ జన్మదిన వేడుకల్ని ఘనంగా నిర్వహించారు, అప్పిగూడ లో భారీగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి తన నివాసంలో ఉదయం నుంచే బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, పత్రికా ప్రతినిధులు, మిత్రులు, అభిమానులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు, బ్రహ్మర్షి పగిడిమర్రి శ్రీనివాస శర్మ, వేదమంత్రాలతో ఆశీర్వచనాలు అందించారు, స్ఫూర్తి విద్యాసంస్థల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్, వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గణేష్ సాగర్, నల్లగొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏలే భాస్కర్, ఎస్.ఎస్ గ్రూప్స్ అధినేత రాసాల రమేష్ సాగర్, (ఎస్ ఎస్ సి)95-96 బ్యాచ్ స్నేహితులు కొండూరు భాస్కర్ గుప్తా, హజార్, రాస మల్ల గణేష్ స్వామి, పెద్ద గోని వెంకటేష్ గౌడ్, నీళ్ల లింగస్వామి గౌడ్, జాంగిర్, రాపర్తి కర్ణాకర్ గౌడ్, పలువురు స్నేహితులు శాలువాతో సత్కరించి, మెమొంటో అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, తుంగతుర్తి ,మోత్కూర్, తిరుమలగిరి, నాగారం, జాజిరెడ్డిగూడెం, అడ్డగూడూరు, నూతనకల్, శాలిగౌరారం పలు మండలాల నుంచి, హైదరాబాదులోని పలు ప్రాంతాల నుంచి పార్టీ శ్రేణులు, మాజీ ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, ఎంపీటీలు, ఎంపీటీసీలు, జడ్పిటిసిలు, మార్కెట్ కమిటీ చైర్మన్ పలువురు నాయకులు హబ్సిగూడ చేరుకొని డా, గాదరి కిషోర్ కుమార్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు

# భాగ్యనగరంలో అడ్డా. కోల్పోతున్న తెలంగాణ బిడ్డలు

**నగరంలో దొరికే ప్రతి పనిని కబ్జా చేసిన ఇతర రాష్ట్రాల వలస కార్మికులు..**

**మధ్యాహ్నం ఒంటిగంట వరకు అడ్డ మీద నిలబడ్డ దొరకని పని.**





యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)భాగ్యనగరంలో గుంత తోడాలన్న- గుడి కట్టాలన్న,తట్ట మోయాలన్నా- తాపీ పని చేయాలన్న, పారపట్టాలన్న- పల్లీలు పాప్కాన్ అమ్మాలన్న, చీరలు అమ్మాలన్న- జాకెట్లు కుట్టాలన్న, స్వీపర్ పనిచేయాలన్న- స్వీట్లు అమ్మాలన్న అడ్డమీది కూలీల నుంచి-తోపుడుబండ్ల పండ్ల అమ్మకం వరకు అంతా ఇతర రాష్ట్రాల వలస కూలీలే.! పంట పొలాల్లో వాళ్లే- కంపెనీలలో వాళ్లే, భాగ్యనగరం లో దొరికే పనులలో మొత్తం వాళ్లే, ఉత్తరప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్, చత్తీస్గడ్, జార?ండ్, పశ్చిమబెంగాల్, అస్సాం, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక కు చెందిన లక్షలాదిగా భాగ్యనగరంలో ఉపాధి పొందుతున్నారు, భాగ్యనగరంలో ఉపాధికి కొరవలేదని తెలుసుకున్న ఇతర రాష్ట్రాల కార్మికులు నగరానికి వలస వస్తున్నారు. ఇతర రాష్ట్రాల కార్మికులు అన్ని రకాల పనులు చేస్తున్నారు, ఇక్కడ రైస్ మిల్లులు, హోటల్లు, భవన నిర్మాణ కార్మికులుగా, ఇటుక బట్టీలు, టైల్స్, పిఓపి, బార్బర్ పని, హోటల్లో మాస్టర్లుగా, వెయిటర్లుగా, ప్రతి కంపెనీలో వాళ్లే ఒక్కటేమిటి అన్ని రకాల పనులు చేస్తున్నారు, చివరికి వైన్స్ సిట్టింగ్లలో బార్ లో సర్వీస్ కూడా చిరు వ్యాపారాలు, పనిచేసే వారు కూడా వాళ్లే నగరంలో ప్రతి పనికి వలస వచ్చి ఉపాధి పొందుతున్న పక్క రాష్ట్రాల కార్మికులే, గ్రామాల నుంచి నగరానికి వచ్చిన తెలంగాణ బిడ్డలకు అడ్డ లేకుండా పోయింది, రానున్న రోజులలో మరో ఉద్యమం తప్పదేమో.

# సిద్ధాంత సౌధానికి మూలస్థంబం రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ప్రచారక్

**భారతదేశ సామాజిక రాజకీయ స్థితిగతులను ప్రభావితం చేయగల శక్తివంతమైన సంస్థ-ఆర్ ఎస్ ఎస్**

**వందేళ్ల ప్రస్థానం పూర్తి చేసుకుంటున్న అతిపెద్ద స్వచ్ఛంద సంస్థ**



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ప్రపంచంలోనే పరిచయం అక్కరలేని అతిపెద్ద స్వచ్ఛంద సంస్థ. ప్రస్తుతం వందేండ్ల ప్రస్తానం పూర్తి చేసుకొంటుంది. ఈ కాలగమనంలో అన్ని రంగాల్లోను సంఘం ద్వారా తయారైన కార్యకర్తలు తమదైన రీతిలో పని చేస్తున్నారు. దేశ సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్నారు. సంస్థ అనుబంధ సంఘాలు శాఖోపశాఖలుగా విస్తరించాయి. భారతదేశ సామాజిక, రాజకీయ స్థితిగతులను ప్రభావితం చేయగల శక్తివంతమైన సంస్థగా ఆర్ఎస్ఎస్ ఎదిగింది. భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ మొదలు వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్రమంత్రులు, రాష్ట్రమంత్రులు, ఎంపీలు, ఎంఎల్ఏలు వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు సంఘ్ నుండి వచ్చినవారే. వారంతా గర్వంగా స్వయంసేవకులమని చెప్పుకుంటున్నారు. సంఘ్ నేడు భవ్యమైన భవంతి వలె కనిపిస్తుంది. అందులో సకల సౌకర్యాలు ఉన్నాయి. కోరకుండానే సంఘ్ వెంట నిలిచేవారు, ఆర్థిక అవసరాలకు వెన్నుదన్నుగా ఆదుకునేవారు చాలామంది ఉంటారు. అయితే ఆ అద్భుతమైన భవనానికి కనిపించని పునాదిరాళ్లుగా పనిచేసే కార్యకర్తలే ప్రచారకులు. ప్రచారక్ అనే పదానికి పర్యాయ పదాలు ఏమిటీ అని విశ్లేషించినట్లయితే బ్రహ్మచారి, యోగి, ధ్యేయనిష్టగల వ్యక్తి, దేశ వైభవ సాధన కోసం తనకు తానుగా భౌతిక సుఖాలను త్యజించినవాడు. ప్రశాంతం, సరళమైన జీవితం గడిపేవాడు. భారతీయ సంప్రదాయాలలో సాధనచేసేవాడు. నిష్కామకర్మయోగి. సన్యాసశ్రమం స్వీకరించిన సర్వసంగపరిత్యాగిగా అభివర్ణించవచ్చు. కంచి కామ కోటి పీఠాధిపతులు, నడిచే దేవుడుగా, ఆది శంకరుల అంశగా కీర్తి పొందిన శ్రీశ్రీశ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతీ మహాస్వామివారైతే ప్రచారక్ ను పరివ్రాజకులుగా సంబోధించారు. సన్యాసి అంతిమ లక్ష్యం మోక్షం. ఆధ్యాత్మిక సాధన ద్వారా భగవంతున్ని చేరుకోవాలనుకుంటాడు. కానీ ప్రచారక్ అలా కాదు. ముక్కుమూసుకొని తపస్సు ఆచరించడం గమ్యం కాదు. తన,మన,ధన పూర్వకంగా తనకు తానుగా భారతమాత చరణాల చెంత ఉండాలని కోరుకునేవాడు. ప్రచారక్ అనే బాధ్యతకు నియమాలు, నిబంధనలు లేవు. ఎలాంటి విధులు నిర్వర్తించాలని లిఖిత పూర్వకమైన నిర్దిష్టమైన పనులు లేవు. సమాజ జీవనంలో మమేకమై పని చేస్తూ తన ఆదర్శవంతమైన ఆచరణ ద్వారా ప్రజల్లో మార్పు సాధించేవాడు. అది కూడా బలవంతంగా తన సిద్ధాంతాలను ఒకరిపై రుద్దడం కాదు. ప్రజల్లో ఉంటూ తన కార్యకుశలతతో వ్యక్తులను నిర్మాణం చేసేవాడు. ఇదే పరంపరగా రూపుదిద్దుకుంది. ఒకరికంటే మరొకరు తమ ఆదర్శ జీవనంతో మహోన్నతమైన వ్యక్తిత్వంతో భవిష్య తరాలకు మార్గదర్శకంగా నిలిచారు. సంస్థాగత బలోపేతానికి ఏ పని అప్పగించిన మహత్కార్యంగా భావించారు. తల్లిసేవగా తలంచి తన్మయత్వం చెందారు. శిఖరసమాన అద్భుత విజయాలు సొంతం చేసుకొన్నారు. ఇలా సాధిస్తుంటే ఏ వ్యక్తికైనా కించెత్తు గర్వం కలుగుతుంది. పేరు,ఖ్యాతి కోరుకొంటారు. తన ఉనికిని గుర్తించాలని ఆశిస్తారు. ఇది మానవ సహజస్వభావం. ఇవేవి కోరనివాడే ప్రచారక్ అనడం అతిశయోక్తి కాదేమో. మొదటి తరం ప్రచారకుల జీవితాలను గమనించినట్లయితే ఆశ్చర్యమే కాదు. ఆనందభాష్పాలు వర్షిస్తాయి. ఎక్కడో పుట్టి.. సంఘ పని కోసం మరొక్కడో చదువుకొని ... డిగ్రీలు సంపాదించి, గోల్డ్ మెడిల్స్ సాధించి ఆ విద్యాయోగ్యతల సర్టిఫికెట్స్ ను కాగితపు ముక్కలుగా త్రుంచి భారతమాత సేవలో తరించినవారెందరో ఉన్నారు. మారు మూల గ్రామాల్లోకి వెళ్లి తమకు అప్పగించిన పని నిష్టగా చేశారు. స్థానిక వేషధారణ, భాషాపద తులను నేర్చుకున్నారు. ఈ ప్రచారక్ తమవాడే అనేంతగా అక్కడి ప్రజలతో మమేకమ య్యారు. తమకంటూ అస్తిత్వం లేకుండా...ఆస్తులు సంపాదించకుండా.. అప్తులను మాత్రమే మిగిల్చుకొన్న ప్రచారకుల సంఖ్య లెక్కతేల్చలేం. తమ ఉనికికి సవాలుగా పరిణమించారని సిద్ధాంత వైరుధ్యం ఉన్నవారు ప్రచారకులను శత్రువులుగా భావించిన సంఘటనలు ఉన్నాయి. అపార్ధాలతో హత్యలు చేస్తే సమిధలుగా మారారు. అతివాదుల దౌర్జన్యాలు, తీవ్రవాదుల తూటాలకు బలైన ప్రచారకులు ఉన్నారు. ధ్యేయసాధన కోసం అహోరాత్రులు శ్రమించారు. అలుపెరుగని పోరాటంలో కుటుంబాలకు దూరంగా బతికారు. దేశ హితం కోసం దేహచింతన మరిచారు. అలా అనారోగ్యం పాలై చిన్నవయసులోనే శరీరాలను త్యాగం చేసిన మహనీయుల చరిత్ర ఏ పుటలకెక్కలేదు. అసలు ప్రచారక్ అంటేనే త్యాగం, సేవ, సమర్పణ,అంకితభావం, ఆత్మాసమర్పణం. ఉత్తమ పుణ్యకార్యం, ఇవే సంఘ్ సిద్ధాంత సౌధానికి మూలస్థంబం. అది వటవృక్షం వలె విశ్వమంతా విస్తరించేందుకు మూల కారణం.

## డిసెంబర్ 18న రాయికల్ లో మహా పడిపూజ



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 16

డిసెంబర్ 18న జగిత్యాల జిల్లా రాయికల్ అయ్యప్ప ఆలయంలో మహా పడిపూజ నిర్వహిస్తున్నట్లు సాయప్ప ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు. ఉదయం గణపతి హోమం, మాతలచే కుంకుమార్చనలక్ష పుష్పార్చన, అనంతరం స్వాములకు భక్తులకు భిక్ష సాయంత్రం 6 గంటలకు మహా పడిపూజ అనంతరం అల్పాహారం ఉంటుందని భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని పేర్కొన్నారు..



## ఎంపీ ధర్మపురి అరవింద్ ను సన్మానించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 16

నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ ని ఢిల్లీలో జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. జగిత్యాలకు నవోదయ కేంద్రీయ విద్యాలయం మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కలిశారు. ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. ఈ సందర్భంగా జగిత్యాల రూరల్ మండలం అంతర్గాం నుండి నేషనల్ హైవే విస్తరణలో భాగంగా అంతర్గాం వద్ద హై లెవెల్ బ్రిడ్జి మరియు అండర్ పాస్ ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. రాయికల్ మండలం బోర్నపల్లి జగన్నాథ్ పూర్ గ్రామాల మధ్యల బ్రిడ్జి ఏర్పాటు చేయాలని, జగిత్యాల నుండి చలిగల్, సింగరావుపేట్, ఇటిక్యాల వెళ్ళే జాతీయ రహదారిలో లోలెవెల్ వంతెనలు ఉండడం వల్ల వర్షాలు కురిసిన సందర్భంలో ప్రజల రాకపోకలకు, రవాణ కు ఇబ్బందిగా మారిందని నిజామాబాద్ జగ్దల్ పూర్ జాతీయ రహదారి నేషనల్ హైవే అనంతారం గ్రామం వద్ద నూతన బ్రిడ్జి ఏర్పాటు చేయాలని. జగిత్యాల నుండి పోలాస రహదారిలో తిప్పన్నపేట పోలాస గ్రామాల మధ్యలో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని దానిని బ్లాక్ స్పాట్ రోడ్డుగా గుర్తించి నిధులు మంజూరు చేసి డివైడర్ ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలని కోరడం జరిగింది. జగిత్యాల నియోజకవర్గ బీర్పూర్ మండలంలో గిరిజన ఆదివాసి బంజారాలు చాలా మంది ఉన్నారు. కోమన్ పల్లి గ్రామంలో ఏకలవ్య పాఠశాల ఏర్పాటుకు చొరవ తీసుకోవాలని వినతి పత్రాన్ని ఇచ్చి కోరడం జరిగింది. సానుకూలంగా స్పందించిన ఎంపీ నిధుల మంజూరుకు హామీ ఇచ్చారని ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ తెలిపారు.



## ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యం వల్లే ప్రాణాలు పోతున్నాయి.

**కనీసం సూచిక బోర్డులైన ఏర్పాటు చేయాలి-**

**భూక్య సంతోష్ నాయక్**

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని జేతిరం తండా నుండి సంగ్య తండా మధ్యలో వాటర్ కెనాల్ ఉంది ఈ మూలమలుపు వద్ద అనేక ప్రమాదాలు జరిగినాయి గతంలో 20 ఏళ్ల యువకుడు 18 ఏళ్ల యువకుడు చనిపోవడం జరిగింది గతంలో కూడా రెండు, మూడు లారీలు అందులో దూసుకెల్లడం జరిగింది ఆటోలు స్కూటర్లు బైక్లు పడి కాళ్ళు చేతులు విరిగి కొంత మంది ప్రాణాలు కోల్పోవడం జరిగింది, ఇది మారుమూల ప్రాంతాల్లో నివసించే రైతులు బావుల వద్ద అదేవిధంగా స్కూల్ బస్సులు నిత్యం రద్దీగా ఉండే ప్రాంతం ఇది, ఎన్ని జరుగుతున్నా కూడా అధికారులు నిమ్మకు నిరసనగా ఉన్నారు గతంలో మేము ఇక్కడ అనేకసార్లు ధర్నాలు రాస్తారోసాలు చేశాం, కానీ ఈలాంటి ఫలితం లేదు, అదే కెనాల్ వద్ద ఒక గుంత ఏర్పడితే ఒక యువకుడు రాత్రిపూట అందులో పడి తలకు బాగా గాయం తగిలి ఆస్పటల్ చావు బతుకుల మధ్యన పోరాడి బతికాడు, గతంలో నా సొంత డబ్బులతో ఈ గుంతలను పోల్చడం జరిగింది కానీ అధికారులు మాత్రం రాలేదు, ఇలా అనేకసార్లు జరుగుతున్నా కూడా ఆర్ఎంబి వ్యవస్థ అధికారులు ఎలాంటి స్పందన లేదు, దానికి ఎలాంటి ఎండికేషన్ లేకుండా, బరిగెడ్ లేకుండా ఆ మూల మలుపుకి సూచికలు లేకుండ ప్రమాదంగా మారింది, గతంలో నేను %=విదీ ఐజు% గారికి ఫోన్ చేస్తే మాకు డబ్బులు లేవు మా దగ్గర చేయడానికి అని సులువుగా తీసి పడేయడం జరిగింది, కాబట్టి అధికారులు ఇప్పుడైనా స్పందించి మరో ప్రాణం పోకముందుకే ఇంకో ప్రమాదం జరగడం అందుకే దీని అరికట్టాలని నివారించాలని డిమాండ్ చేస్తున్నాం లేనియెడల త్వరలో రోడ్డు మీదనే భారీ ఎత్తున ధర్నాలు చేస్తామని హెచ్చరించడం జరిగింది, ఈ కార్యక్రమంలో స్థానికులు పాల్గొన్నారు



## సిపిఐ సభ్యత్వం తీసుకొని ప్రజా పోరాటాలను విజయవంతం చేయాలి.

**మండల కార్యదర్శి నర్రగిరి ,**

**ఏఐటీయూసీ భవన నిర్మాణం కార్మిక సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ అన్నెపు ప్రభు,**

శంషాబాద్ వార్త మిర్రర్ భారత కమ్యూనిస్టు పార్టీ 2025 సభ్యత్వని శంషాబాద్ మండల కేంద్రం లో మున్సిపల్ పరిధిలోని కొత్వాల్ గూడ లో సిపిఐ పార్టీ సభ్యత్వాన్ని ఆ పార్టీ సభ్యులకు కార్మికులకు అందజేసి జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆర్ యాదగిరి,మండల కార్యదర్శి నర్ర గిరి, మరియు సిఐటియు భవన నిర్మాణం కార్మిక సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ అన్నెపు ప్రభు, తో కలసి ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కమ్యూనిస్టు పార్టీ దేశంలో బడుగు జీవుల పక్షాన పోరాడుతున్న దని వారన్నారు ఎర్రజెండా లేకపోతే దేశంలో దోపిడీదారుల ఆగడాలు అరాచకాలు పెట్రేగిపోయే పని వారు తెలిపారు1925 డిసెంబర్ 26న కాన్పూర్లో కమ్యూనిస్టు పార్టీ ఏర్పడిందని 2024 డిసెంబర్ 26 తో 99 సంవత్సరాలు పూర్తి చేసుకొని 100 సంవత్సరాల వసంతంలోకి అడుగుపెట్టడం గొప్ప చరిత్రని వారు అన్నారు సిపిఐ పార్టీలో సభ్యత్వం తీసుకొని ప్రజా పోరాటాలను విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో బాలయ్య నరేష్ నాయక్ రాము సురేష్ భాస్కర్ మల్లేష్ సుధాకర్ శ్యామ్ కృష్ణ సందీప్ తదితరులు పాల్గొన్నారు.



## అయ్యప్ప దీక్ష మాలధారణ స్వాముల నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమం

### - అన్నదానం నిర్వాహకులు తొర్పునురి నరసింహ గౌడ్,

వార్తా మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి డిసెంబర్ 16


శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయం లో కార్యక్రమం నిర్వహించిన పబ్బు కుమార్ పద్మ దంపతులు కుమారుడు కోడలు వంశి గౌడ్ భవాని కూతురు ప్రత్యూష మనవడు మనవరాలు విహన్ గౌడ్ అవని అద్వానీ,కోడెం రాములు రాధ దంపతులు కుమారుడు కోడలు కుమార్తె శ్రీకాంత్ యామిని సాయి కుమార్ అఖిల అన్నప్రసాదం నిర్వహించడం జరిగింది. వారికి కుటుంబానికి అష్ట ఐశ్వర్యాలు ఆయిరు ఆరోగ్యాలు ప్రసాదించాలి కోరుతూ అయ్యప్ప స్వామినీ మనసారా కోరుకుంటున్నాం.ఈ కార్యక్రమంలో అన్నదానం నిర్వాహకులు తొర్పునురి నరసింహ గౌడ్, సన్నిధానం గురుస్వాములు చెరకు అశోక్ గౌడ్,చెవగొని మహేష్ గౌడ్,ఐతగొని శ్రీను గౌడ్, సొవ్వాజు మల్లేష్ చారి, కళ్లెం నాగరాజు గౌడ్,బత్తుల మల్లేష్ గౌడ్,మారగొని గణేష్ గౌడ్,పాశం భరత్, పబ్బు శ్రీకాంత్ గౌడ్, మలిగె రవి, పోల్దదాస్ రాజు, ఉప్మాగుల శ్రీశైలం గౌడ్, దేశగొని రాజు మేకల అనిల్, సన్నిధానం స్వాములు మీసాల శ్రీకాంత్,చెరకు రాకేష్ గౌడ్,మార్గం శేఖర్, మోహన్ కృష్ణ,మాదగోని స్వామి, ఆందోజు సన్నిద్ చారి,హర్ష గౌడ్, ఆప్పిడి శేకర్ రెడ్డి, శ్రవణ్,సురేష్,సన్నిధానం స్వాములు పాల్గొన్నారు...

## డా, గాదరి కిషోర్ కుమార్ జన్మదినం సందర్భంగా తన చిత్రపటాన్ని అందజేసిన

### మిత్రుడు ఆర్టిస్ట్ మందుగుల శ్రీనివాస్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ జన్మదినం సందర్భంగా తన ప్రియతమ నాయకుడికి బర్త్డే గిఫ్ట్ గా ఇవ్వాలని పెన్సిల్ ఆర్ట్ వేసి డా,గాదరి కిషోర్ కుమార్ కు తన మిత్రులతో కలిసి తన చిత్రపటాన్ని అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, (ఎస్ ఎస్ సి) బ్యాచ్ మిత్రుడు, ప్రముఖ ఆర్టిస్ట్ మందుగుల శ్రీనివాస్, డా, గాదరి కిషోర్ కుమార్ స్పందించి పెన్సిల్ ఆర్ట్ చాలా బాగుందని ఆర్టిస్ట్ మందుగుల శ్రీనివాసుని అభినందించాడు



## విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ వెన్ రాజు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి డిసెంబర్ 16

చౌటుప్పల పట్టణ కేంద్రంలోని లాక్కారం 08వ వార్డులో ప్రజలకి విద్యుత్ సమస్య తలెత్తకుండా ఉండేందుకు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు చేతుల మీదుగా ప్రారంభించడం జరిగినది.ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గ ఎన్నికల ఇన్చార్జి పబ్బు రాజు గౌడ్,మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనా రెడ్డి, షాది ఖానా చైర్మన్ ఎండీ కరీం,కౌన్సిలర్ ఎండీ బాబా షరీఫ్, కొయ్యాడ సైదులు,ఎలక్ట్రాన్ ఏ ఈ సతీష్, మాజీ సర్పంచ్ పాశం సంజయ్ బాబు, కంచరకుంట్ల రాంరెడ్డి తదితర ముఖ్యులు పాల్గొన్నారు.

## అయాన్స్ భార్గవ్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో మహా రక్తదాన శిబిరం

**అయాన్స్ భార్గవ్ సేవా ట్రస్ట్ నిర్వాహకులు**

**బోదుల మురళి, రిజ్జు, భానుప్రకాష్**

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి డిసెంబర్ 16చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని గట్టు శ్రీరాములు ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ఆయాన్స్ భార్గవ్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో మహా రక్తదాన శిబిరం ఏడవసారి ని మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది.అనంతరం చైర్మన్ వెన్ రెడ్డి రాజు మాట్లాడుతూ రక్త దానం చేసి ప్రాణ దాతలు కావాలని ప్రతిరోజూ రక్తం అవసరం ఉండి ఎంతోమంది ఇబ్బందులకు గురౌతున్నారని, తలసేమియా, గర్భిణులు, ప్రమాదాల్లో గాయపడిన వారు రక్తం దొరకక చాలా ఇబ్బందులు పడతారు.రక్తదానం చేయడం వల్ల ఎంతో మంది ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు.ప్రతి రక్తపు బొట్టు విలువైనదని, ఏదైనా పునరుత్పత్తి చేసుకోవచ్చు గానీ రక్తాన్ని మాత్రం ఎవరో ఒకరు దానం చేయడం వల్లే పొందవచ్చన్నారు. రక్త దానంపై అపోహలు వీడాలన్నారు.ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గ ఎన్నికల ఇన్చార్జ్ పబ్బు రాజు గౌడ్, మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనా రెడ్డి,



కౌన్సిలర్ ఎండీ బాబా షరీఫ్,కొయ్యడ సైదులు,కాంగ్రెస్ నాయకులు మొగుదాల రమేష్ గౌడ్,షాదిఖాన చైర్మన్ ఎండీ కరీం, మాజీ సర్పంచి పాశం సంజయ్ బాబు, కంచరకుంట్ల రాంరెడ్డి పాల్గొన్నారు. ఈ రక్త దాన శిబిరంలో స్వచ్ఛందంగా 100 కి పైగా మంది రక్త దానం చేయడం జరిగింది.ప్రతి రక్త ధాతని అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు బోదుల మురళి, రిజ్జు, భానుప్రకాష్ తదితరులు పాల్గొన్నారు

## భారతీయ సంస్కృతి సంప్రదాయాల ధర్మనిరతిని సనాతన ధర్మాన్ని ప్రచారం చేయలి

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి డిసెంబర్ 16మాస పౌర్ణమిని పురస్కరించుకొని...గృహ సీమలో ఇంటింటా భగవాన్ నామ సంకీర్తన సుధా స్రవంతి వేడుకలుగత 88 నెలల నుండి ఇంటింటా భగవాన్ నామ సంకీర్తన సుధా స్రవంతి కార్యక్రమాన్ని పౌర్ణమి రోజున శ్రీ భావన ఋషి కళానికేతన్ చౌటుప్పల వారు నిర్వహించడం జరుగుతున్నది. ఇందులో భాగంగా ఆదివారం రాత్రి చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధి వలిగొండ రోడ్డులోని కళ్లెం పెంటారెడ్డి వెంచర్ లో కాలనీ అధ్యక్షుడు, సీనియర్ జర్నలిస్ట్ సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,- రజిత దంపతుల నివాసంలో భక్తి కీర్తన గాన నీరాజనం నిర్వహించడం జరిగింది.అనంతరం భారతీయ సంస్కృతి సంప్రదాయాల ధర్మనిరతిని సనాతన ధర్మాన్ని ప్రచారం చేయడం జరుగుతుంది. ఈ సందర్భంగా శ్రీ భవనా ఋషి కళానికేతన్ వ్యవస్థాపక అధ్యక్షులు బడుగు శ్రీరాములు మాట్లాడుతూ వెలుగుతున్నప్పుడు హారతిగా మలుగుతున్నప్పుడు సురభిలంగా పరిమళాలను పరివ్యాప్తం చేసే దిశగా మనిషి ధార్మిక సంపత్తిని పెంపొందించుకోవాలని కోరారు. ధన సంపత్తి కన్నా దైవసంపత్తి మిన్న గా భావించాలి. పౌర్ణమి హిందూ సమాజంలో ఒక ప్రత్యేకమైన పర్వదినం అని అదేవిధంగా పౌర్ణమి రోజున చంద్రుని నుండి అమృత కిరణాలు ప్రసరించునని ఈ రోజున మనం సంకల్పించుకున్న సంకల్పాలు వేల రెట్ల ఫలితాలను ఇచ్చును అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు బడుగు శ్రీరాములు, గౌరవాధ్యక్షులు గోశిక



బిక్షపతి,ఉపాధ్యక్షులు శ్రీమతి బడుగు సావిత్రి, బడుగు బాలరాజు, ప్రధాన కార్యదర్శి పోలోజు రాజు, ఆర్థిక కార్యదర్శి గంజి మార్కండేయ, సభ్యులు బొప్పాయి సింహాచలం పోలోజు వెంకటాచారి,కాసోజు గిరిధరాచారి, కోనము వినోద,గోశిక బాలరాజు, బడుగు జయప్రకాష్, దార హరికుమార్, పోలోజు కృష్ణ చారి గోశిక స్వామి తదితరులు ఎల్లరు పాల్గొన్నారు.

## శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయంలో మహా పడిపూజ

### బొబ్బిళ్ళ మురళీ గురుస్వామి

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి డిసెంబర్ 16శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయంలో మహా పడిపూజ కార్యక్రమం బొబ్బిళ్ళ మురళీ గురుస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.చౌటుప్పల్ పురపాలక పరిధిలోని పెద్దిరెడ్డి గోపాల్ గురుస్వామి 18వ శబరిమల యాత్ర సందర్భంగా శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన శ్రీ అయ్యప్ప స్వామి వారి మహా పడిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. శ్రీ అయ్యప్ప స్వామి వారికి పంచామృత అభిషేకములు శ్రీ మహాగణపతి శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారికి అభిషేకములు అష్టోత్తరము నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మురళి గురుస్వామి మాట్లాడుతూ 18 సంవత్సరాలుగా శబరిమలకు వెళ్తూ అయ్యప్ప దీక్ష నియమాలు పాటిస్తూ అష్టాదశ సోపానం ఎక్కుతున్నటువంటి గురుస్వాములు తమలో ఉన్న చెడుని ప్రక్షాళన చేసుకోవాల్సిన అవసరం ఉంది. 18 సంవత్సరాలు ఒక భక్తుడు మాల ధరించి ఇరుముడి దాల్చి 18 మెట్లు ఎక్కుతున్న ప్రతిభక్తులు కూడా తమలో ఉన్న అరిషడ్ వర్గాలను త్యాదించాల్సిన అవసరం ఉన్నదని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్ గురుస్వామి, ఉపాధ్యక్షులు తూర్పాటి శంకర్ గురుస్వామి, ఉప్పు ఆంజనేయులు గురు స్వామి అంతటి రాము గౌడ్ గురు, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి గురు స్వామి, ఎలుగుబెల్లి అనిల్ గురు స్వామి, గుత్తికొండ సుధీర్ గురుస్వామి, దేవాలయ అర్చకులు ఓంకార్ శాస్త్రి గారు, లక్కారం



గురుస్వాములు గుండెబోయిన ఆంజనేయులు గురు స్వామి గుండెబోయిన వెంకటేష్ గురు స్వామి, సుక్క సుదర్శన్ స్వామి నాగరాజు స్వామి, రాజు రెడ్డి గురుస్వామి, దయాకర్ రెడ్డి స్వామి, సామ్రాట్ స్వామి, బొంగు బాబు స్వామి, రాజేష్ స్వామి, అప్పాడి శ్రీను స్వామి, గోశిక రాజేంద్ర గురు స్వామి, పందుల స్వామి గురు స్వామి, మునుకుంట్ల రమేష్ గౌడ్ గురు స్వామి, పోలు దాసు, నాగేష్,గురుస్వామి, తదితర వందలాది అయ్యప్ప అయ్యప్ప స్వాములు మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు..

## వికృత రూపం దాలుస్తున్న ఆదానీ, అంబానీల స్నేహం

**దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఆదాని,అంబానీ లతో చేస్తున్న స్నేహం వికృత రూపం దాలుస్తుందని**

**సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం విమర్శించారు**

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి డిసెంబర్ 16 సిపిఎం పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా తృతీయ మహాసభల సందర్భంగా సోమవారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని ఎస్ఎమ్ఆర్ గార్డెన్ లో నిర్వహించిన ప్రతినిధుల సభకు హాజరైన సందర్భంగా విలేకరులతో మాట్లాడారు.దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రజల కష్టార్జితంతో పోగేసిన సంపదను ఆదాని,అంబానీలకు దోచిపెట్టడం సరికాదన్నారు.సౌర విద్యుత్ ప్రాజెక్టుల కోసం విదేశాల్లో సేకరించిన70,80 వేలకోట్ల సంపదను లంచాల రూపకంగా ఏపీ ముఖ్యమంత్రి జగన్ కు రూ 17 వందల ఇచ్చినట్లు అమెరికా ప్రభుత్వం బయట పెట్టిందన్నారు.దీంతో తెలంగాణ రాష్ట్రంలో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆదాని ఇచ్చిన రూ.100 కోట్లు తిరిగి ఇవ్వడం సంతోషకరమైన అన్నారు.దావోస్ నగరంలో నిర్వహించిన జాయింట్ మీటింగ్ లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదాని,అంబానీలతో కుదుర్చుకున్న రూ.12400 ల కోట్ల సంగతి ఏంటో ప్రజల ముందు బహిర్గతం చేయాలన్నారు.జెమిలీ ఎన్నికలు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం దీన్ని సీపీఐ(ఎం) పూర్తిగా వ్యతిరేకిస్తుందన్నారు. బిజెపి ప్రభుత్వం శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో జమిలి ఎన్నికల బిల్లు పెట్టనుందన్నారు.జమలి ఎన్నికలు ఫెడరల్ వ్యవస్థను దెబ్బ తీయడమే కాకుండా రాష్ట్రాల స్వయం శక్తిని బలహీనపరుస్తుందన్నారు.ఎన్నికల ఖర్చులు తగ్గకపోను మరింత పెరిగే ప్రమాదం ఉందన్నారు.జమిలి ఎన్నికలు దేశ సంక్షేమానికి మంచివి కావన్నారు.ఒక రాష్ట్రంలో అవిశ్వాసంతో ప్రభుత్వం కూలిపోతే తిరిగి ఎన్నికలు నిర్వహించరా? అన్నారు.6 గ్యారంటీల పేరుతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పూర్తయిన సందర్భంగా ఉత్సవాలు చేయడం లో అర్థం లేదన్నారు.ప్రజలకు ఇచ్చిన హామీలు ఏ మేరకు అమలయ్యాయో ఆత్మ విమర్శ చేసుకోవాలన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదే పదే చెప్పుతున్న ప్రజాసామ్య పరిరక్షణ ఏడవ గ్యారంటీ అమలు చేయడం లేదన్నారు.హైడ్రా



పేరుతో పేదల ఇండ్లకు కూల్చడం,రామగుండం అడవులు నరకడం, ప్రాజెక్టుల పేదల భూములు గుంజుకోవడం, గ్రూపు వన్ విద్యార్థుల అరెస్టు చేయడం ఆ ప్రజాస్వామ్యకం కాదా అని ప్రశ్నించారు.గత బీఆర్ఎస్ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానికి తేడా ఏమీ లేదన్నారు. ముఖ్యమంత్రిలు ఎక్కడికి పోతే అక్కడ సిపిఐ(ఎం) నాయకులన అరెస్టు చేయడంలో ఇద్దరూ ఒకటే అన్నారు.ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలన్నీ అమలు చేసి పాలించాలని కోరారు. ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడితే సిపిఐ(ఎం) చూస్తూ ఊరుకోదన్నారు.ఈ విలేకరుల సమావేశంలో కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు,రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వీరయ్య,జూలకంటి రంగారెడ్డి,పోతినేని సుదర్శన్, బొంతల చంద్రారెడ్డి,జిల్లా కార్యదర్శి ఎండి జాంగిర్,రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ,బట్టుపల్లి అనురాధ,పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు మంగా నర్సింహులు,మాటూరు బాలరాజు,కల్లూరి మల్లేశం,దోనూరి నర్సిరెడ్డి,దాసరి పాండు,మేక అశోక్ రెడ్డి జిల్లా కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి, ఎండి పాషా, మండల కార్యదర్శి గంగాదేవీ సైదులు, కార్యదర్శి గోషిక కరుణాకర్,జిల్లా డివైఎఫ్ఐ అధ్యక్ష కార్యదర్శులు పల్లె మధుకృష్ణ,గడ్డం వెంకటేష్, మండల నాయకులు రాగిరు కిష్టయ్య, తడక మోహన్,చింతల సుదర్శన్,పల్లె శివకుమార్,బోదాస్ వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు

## గ్రూప్-2 రెండవ రోజు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన సబ్ కలెక్టర్ అమిత్

మిర్యాలగూడ డిసెంబర్ 16:-( వార్త మిర్రర్)టిజిపిఎస్సి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా గ్రూపు -2 పరీక్షలు రెండొ రోజు సోమవారం మిర్యాలగూడలోనీ 28 పరీక్ష కేంద్రాలలో ప్రశాంతంగా, సంపూర్ణంగా జరిగాయి. మిర్యాలగూడ పట్టణం, మండలంలో 28 పరీక్ష కేంద్రాలలో పేపర్ -3 ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు జరగగా మధ్యాహ్నం 3 గంటల నుండి పేపర్ -4 పరీక్ష ప్రశాంతంగా ముగిసాయి. పరీక్ష కేంద్రాల వద్ద సుమారు 160 మంది సీఐలు, ఎస్ఐలు, ఎఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్ పోలీసు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అన్ని కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేశారు. పరీక్ష హాలులోనికి పంపే ముందు అభ్యర్థులకు మెటల్ డిటెక్టర్ తో తనిఖీలు చేసిన తర్వాత పరీక్ష హాలు లోకి అనుమతించారు. 28 పరీక్ష కేంద్రాలలో మొత్తం 7,941 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరు కావలసి ఉండగా రెండో పేపర్ లో తగ్గిన మూడో పేపర్ లో 12 మంది పెరిగారు. పేపర్- 3 పరీక్షకు వచ్చినల్ వారిలో 3074 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కాగా 4,855 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు. పేపర్- 4 పరీక్షకు 3062 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరు కాగా 4,879 అభ్యర్థులు పరీక్షకు హాజరు కాలేదు, నాలుగో పేపర్ లో 12 మంది పరీక్ష రాయలేదు. రెండవ రోజు మొత్తం మీద 38 మంది అభ్యర్థులు పరీక్ష రాయలేదు . మిర్యాలగూడ లోని 28 కేంద్రాలలో మూడో పేపర్ కు 62.06 శాతం, నాలుగో పేపర్ కు 62.1 శాతం అభ్యర్థులు గ్రూప్-2 పరీక్షకు గైర్హాజరయ్యారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు చేశారు. స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల పరీక్ష



కేంద్రాలను ఆకస్మికంగా మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ తనిఖీ చేశారు. ఆయన వెంట తహసిల్దార్ ఎన్.హరిబాబు, పరీక్షల రీజినల్ కోఆర్డినేటర్ వెంకటరమణ, అసిస్టెంట్ కో ఆర్డినేటర్ రాజు, రూట్ ఆఫీసర్లు మండల విద్యాధికారి ఎల్.బాలునాయక్, డి.ధర్మా నాయక్, కొర్ర కృష్ణ కాంత్ నాయక్, శివకుమార్, జాయింట్ రూట్ఆఫీసర్లు, ఇన్స్పెక్టర్లు కోట కరుణాకర్, పి.నాగార్జున, ఎస్ఐలు శోభన్ బాబు, వీరశేఖర్, సుధీర్ కుమార్, కె.నరేష్, వి.శేఖర్, పి.లోకేష్, ఉన్నారు.

# దేశ భవిష్యత్తు కోసం పోరాడేది కమ్యూనిస్టులే.

### ఆదాని,అంబానీలకు,కార్పొరేట్ శక్తులకు దేశాన్ని తాకట్టు పెడుతున్న మోడీ విధానాలపై పోరాడుదాం.. బీవీ రాఘవులు

### సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి డిసెంబర్ 16

దేశ భవిష్యత్తు కోసం నాటి నుంచి నేటి వరకు పోరాడేది కమ్యూనిస్టులేనని అందులో సిపిఎం అగ్రభాగాన ఉంటుందని దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఆదాని అంబానీ కార్పొరేట్ శక్తులకు దేశాన్ని తాకట్టు పెట్టే విధానాలకు వ్యతిరేకంగా మరిన్ని పోరాటాలకు ప్రజల సిద్ధం కావాలని సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు ప్రజలకు పిలుపునిచ్చారు. ఆదివారం చౌటుప్పల్లో సిపిఎం జిల్లా మూడవ మహాసభల సందర్భంగా ప్రారంభ సూచికగా నిర్వహించిన భారీ బహిరంగ సభకు జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ అధ్యక్షత వహించగా ఈ సభకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ దేశంలో నాటి స్వాతంత్ర్య పోరాటం నుండి నేటి వరకు దేశం కోసం దేశ భవిష్యత్తు కోసం పోరాడేది కమ్యూనిస్టులేనని అన్నారు దేశంలో నరేంద్ర మోడీ అధికారులకు వచ్చిన తర్వాత దేశంలో నాటినుండి నేటి వరకు నేలకొల్పిన అనేక అనేక ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు కారు చౌకగా అమ్మకానికి పెడుతున్నాడన్నారు.దేశంలో కుల మత ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొడుతూ ప్రజల్లో వైశ్యామ్యాలను సృష్టిస్తున్నారన్నారు. దేశంలో ప్రజల సమస్యలను పరిష్కరించకుండా ప్రజల్లో గందరగోళాన్ని సృష్టించేందుకు ప్రాంతీయ,మత ఉద్యమాలను ముందుకు తెస్తున్నారని ప్రజల మధ్యన విభజనను సృష్టిస్తున్నారని విమర్శించారు.బిజెపి విధానాలపై కాంగ్రెస్ పార్టీ ఎందుకు మౌనంగా ఉంటుందో సమాధానం చెప్పాలన్నారు. లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ అసెంబ్లీలో బిజెపి విధానాలపై చర్చించి ఈ విధానాలను మేము వ్యతిరేకిస్తున్నాము. అంటూ తీర్మానాలు ఎందుకు చేయలేకపోతుందని వారు ప్రశ్నించారు. ఇప్పటికైనా బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలన్నారు.బిజెపి విధానాలపై కాంగ్రెస్ మౌనంగా ఉన్న సిపిఎం చూస్తూ ఊరుకోదని మరిన్ని పోరాటాలు నిర్వహిస్తామని సిపిఎం నిర్వహిస్తున్న పోరాటాల్లో ప్రజలు పెద్ద ఎత్తున భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు. సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చేరుపల్లి సీతారాములు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి లు మాట్లాడుతూ ఈ జిల్లాలోని అనేక పరిశ్రమలు ఒకవైపు కాలుష్యాన్ని వెదజల్లుతున్నాయని మరొకవైపు మూసి జల కాలుష్యం ప్రజలను పట్టిపీడిస్తున్న పాలకులు ఇప్పటివరకు కాలుష్యాన్ని




నివారించేందుకు ప్రణాళిక బద్ధమైన కృషి చేయలేదన్నారు కాలుష్య నివారణకు జిల్లాలో ఎస్టిపి ప్లాంట్లను ఏర్పాటు చేసి ప్రభుత్వ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష టిఆర్ఎస్ పార్టీలు ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకోవడం తప్ప ప్రజా సమస్యలపై చర్చిందేమి లేదన్నారు రాష్ట్ర ప్రభుత్వం డైవర్షన్ రాజకీయాలను పక్కకు పెట్టి ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అర్హులైన పేదవారందరికీ ఇండ్లు ఇళ్ల స్థలాలని వెంటనే మంజూరు చేయాలని నిరుద్యోగులైన నిరుద్యోగులకు వెంటనే ఉద్యోగాలు కల్పనకు కృషి చేయాలని రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వాలని పంటల బీమా పథకాన్ని వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా ఈ జిల్లాలో అనేక ప్రజా సమస్యలపై సిపిఎం పెద్ద ఎత్తున పోరాటాలను నిర్వహించిందని భవిష్యత్ కాలంలో మరిన్ని పోరాటాలను నిర్వహించేందుకు సిపిఎం మహాసభల్లో ప్రణాళికలు రూపొందిస్తామని ప్రజలు సిపిఎం పోరాటాల్లో పెద్ద ఎత్తున పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. ఈ బహిరంగ సభలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ బట్టుపల్లి అనురాధ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరు బాలరాజు,మంగ నరసింహ,కల్లూరి మల్లేశం, దోనూరి నర్సిరెడ్డి,మేక అశోక్ రెడ్డి,దాసరి పాండు, డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్,పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు మోత్కూర్ నరహరి, జిల్లా కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి, ఎండి పాషా,బండారు నరసింహ,మండల పట్టణ కార్యదర్శులు, గంగాదేవి సైదులు,గోశిక కరుణాకర్, జిల్లా కమిటీ సభ్యులు సిర్పంగి స్వామి, జల్లల పెంటయ్య, మద్దెల రాజయ్య, బొడ్డుపల్లి వెంకటేశం,దోడ యాదిరెడ్డి, శ్రీనివాస చారి,మాయ కృష్ణ,దయ్యాల నరసింహ, బోలగాని జయరాములు,చౌటుప్పల్ మండల,పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు..



## సీఎం కప్ బేస్ బాల్ జిల్లా జట్ల ఎంపిక.

## జిల్లాకు పేరు తేవాలి డి.ఎస్.పి రాజశేఖర్ రాజు

మిర్యాలగూడ డిసెంబర్ 16:-( వార్త మిర్రర్) పల్లె నుంచి ప్రపంచ స్థాయికి ఎదగాలని ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సీఎం కప్ రాష్ట్రస్థాయి పోటీలు ఈనెల 18 నుండి 21 తేదీ వరకు హైదరాబాద్ గచ్చిబౌలిలో నిర్వహించనున్న బేస్ బాల్ రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీలకు నల్గొండ జిల్లాస్థాయి క్రీడాకారుల ఎంపిక సోమవారం మిర్యాలగూడ ఎన్ఎస్పి క్యాంపు రాజీవ్ స్టేడియంలో నల్గొండ జిల్లా క్రీడ, యువజన అధికారి నర్సిరెడ్డి ఆధ్వర్యంలో బేస్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి చిర్ర మల్లేష్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథి మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్రాజు, మిర్యాలగూడ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి క్రీడాకారులను పరిచయం చేసుకొని జిల్లా జట్టు ఎంపికను ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎస్పీ రాజశేఖర్ రాజు మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడలలో కూడా రాణించాలని క్రీడల ద్వారా మంచి నడవడిక క్రమశిక్షణ ఏర్పడుతుందని రాష్ట్రస్థాయి బేస్ బాల్ పోటీలలో నల్గొండ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని క్రీడాకారులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వార్డ్ కౌన్సిలర్ ఎండీ.జాని క్రికెటర్, దామరచర్ల మాజీ సర్పంచ్ బంటు కిరణ్, సీనియర్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు. విర్లపాల పాల్గొన్నారు.

## శ్రీ జనమంచి గౌరీ జి యువ పురస్కార్ ఎంపిక ప్రక్రియకు దరఖాస్తు చేసుకోండి

### మల్యాల రాకేష్ ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 16సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్నటువంటి 40 సంవత్సరాల లోపు గల వ్యక్తులు,ఆయా సంస్థల ప్రతినిధులు శ్రీ జనమంచి గౌరీ జి యువ పురస్కార్ ఎంపిక ప్రక్రియకు దరఖాస్తు చేసుకోగలరు-ఏబీవీపీ తెలంగాణ ఒక ప్రకటనలో తెలియకజేశారు.అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 43వ రాష్ట్ర మహాసభలు డిసెంబర్ 23 నుంచి 25వ తేదీలలో సిద్దిపేట్ లో జరగనున్నాయి. ఏబీవీపీ విద్యార్థి సంస్థ 75సంవత్సరాల ప్రస్థానంలో రాజకీయ పార్టీలకు అతీతంగా జాతీయ భావ సిద్ధాంతంతో విద్యార్థి యువతలో జాతీయ భావాన్ని నింపుతూ విద్యారంగ సమస్యలు మరియు సమాజంలోని అనేక సమస్యల పైన అనునిత్యం పోరాడుతూ పేద విద్యార్థులకు అండగా నిలుస్తూ జాతీయ పునర్ నిర్మాణం వైపు అడుగు వేస్తున్న సంస్థ ఏబీవీపీ. విద్యార్థి పరిషత్ లో ఒక కుటుంబం అనే భావనతో పనిచేయడం జరుగుతుంది. అదేవిధంగా విద్యార్థి పరిషత్ లో దేశవ్యాప్తంగా వందలాదిమంది తమ వ్యక్తిగత జీవితాలను కుటుంబాలను వదిలి దేశం ముందు తర్వాతే నేను అనే భావంతో తమ జీవితకాలమంతా పూర్తి సమయ కార్యకర్తగా భరతమాత సేవలో కొనసాగుతున్నారు. అలాంటి వారిలో ఒక మహానుభావులు శ్రీ జనమంచి గౌరీ శంకర్ జి దాదాపు విద్యార్థి పరిషత్ లో 35 సంవత్సరాలు పూర్తి సమయ కార్యకర్తగా పనిచేస్తూ విద్యార్థి పరిషత్ అంటే కేవలం ఉద్యమాలకే పరిమితం కాదు సేవా కార్యక్రమాలు కూడా చేయగలదు అని వారు పనిచేస్తున్నటువంటి తరుణంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి సేవా గుణాన్ని ప్రేరేపించే గొప్ప సంస్థగా నిరూపించిన వ్యక్తి గౌరీ జి. వారు విద్యార్థి పరిషత్ లో ఒక కార్యకర్త స్థాయి నుంచి అఖిలభారత సహా సంఘటన మంత్రి స్థాయికి ఎదిగి ఎంతోమందికి ఆదర్శప్రాయులయ్యారు. వారు 2001 జులై 17న బెంగళూరులోని ప్రశాంతి కుటీర్ లో పరమపదించడం జరిగింది. వారి సేవా భావానికి స్ఫూర్తిగా సమాజంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నటువంటి యువతను ప్రోత్సహించాలనే ఆలోచనతో అవార్డు



ప్రధానం చేయడం జరుగుతుంది. ఏబీవీపీ ప్రతి సంవత్సరం జరిగే రాష్ట్ర మహాసభల్లో దరఖాస్తు చేసుకున్నటువంటి వ్యక్తుల జాబితాను పరిశీలించి వారిలో ఒకరిని ఎంపిక చేయడం జరుగుతుంది.ఎంపికైన వారికి ఏబీవీపీ రాష్ట్ర మహాసభలలో 50 వేల నగదు మరియు జ్ఞాపిక తో సత్కరించడం జరుగుతుంది. కావున సేవ కార్యక్రమాలు చేస్తున్నటువంటి 40 సంవత్సరాల లోపు గల వ్యక్తులు, ఆయా సంస్థ ప్రతినిధులు గౌరీ జి యువ పురస్కార్ కు పూర్తి వివరాలతో దరఖాస్తు చేసుకోగలరు.దరఖాస్తు వివరాలు :94408 04821,రామకృష్ణ సర్ 9490866833ప్రమోద్ సర్ 7702246262మురళి సర్ 94401 06774 మల్యాల రాకేష్ ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఒక ప్రకటన లో తెలిపారు.



## అసంఘటిత కార్మికులకు సమాన పనికి

## సమాన వేతనం అందించాలని సబ్ కలెక్టర్కు వినతి

మిర్యాలగూడ డిసెంబర్ 16:-( వార్త మిర్రర్) ఎంసిపిఐయు, ఎఐటీయుసి రాష్ట్ర కమిటీల పిలుపు మేరకు మిర్యాలగూడ సబ్ కలెక్టరేట్ ముందు ఎంసిపిఐయు, ఎఐసిటీయు నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ధర్నా చేసి మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎంసిపిఐయు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వస్కుల మట్టయ్య, ఎఐటీయుసి జిల్లా కార్యదర్శి ధిరవత్ మోహన్ నాయక్, ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి వస్కుల సైదమ్మ, జిల్లా సహాయ కార్యదర్శి పోతుగంటి కాశి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ కార్పొరేట్ శక్తులకు దాసోహం ఉంటుందన్నారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలను ప్రైవేటుకరిస్తూ కార్మికుల సంఖ్యను దినదినం తగ్గించుచున్నారన్నారు. దీనివలన లక్షలాదిమంది సంఘటిత కార్మిక అసంఘటిత రంగంలోకి నెట్టు వేయబడుతున్నారన్నారు అనేక పోరాట ఫలితాలు సాధించిన 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్లుగా మార్చి పెట్టుబడుదారి కార్పొరేట్లకు రెడ్ తివాచి పరిచింది కేంద్ర ప్రభుత్వం అన్నారు. మన రాష్ట్రంలో కూడా ప్రభుత్వ రంగ పరిశ్రమలు లేదన్నారు దేశం, రాష్ట్రంలో అసంఘటిత కార్మిక వర్గం కోట్లాదిదిమంది ఉన్న వారి శ్రమకు తగిన వేతనాలు సంక్షేమం లేదన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని అసంఘటిత కార్మికులకు సమగ్ర కార్మిక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంసిపిఐయు జిల్లా నాయకులు కిరణ్, భరత్, వీరయ్య, రవీందర్, మల్లేష్ పాల్గొన్నారు



## ఆన్లైన్లో ఇసుక దొరకటం లేదు

## సమస్య తీర్చాలని సబ్ కలెక్టర్కు వినతి పత్రం

మిర్యాలగూడ డిసెంబర్ 16:-( వార్త మిర్రర్)దాదాపు ఆరు నెలలుగా మిర్యాలగూడలో ఆన్ లైన్ లో ఇసుక దొరకడం లేదని, ఆఫ్ లైన్ లో విపరీతంగా ఉందనీ ఆలిండియా బంజారా సేవా సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు బి.రతన్ సింగ్, ఎల్ హెచ్పిఎస్ నాయకులు సైదానాయక్ లు మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ ని కలిసి వినతిపత్రం సమర్పించి సమస్య వివరించారు. మిర్యాలగూడలో ఇసుక ఎక్కువ రేటుకు అమ్ముతునందున ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఇసుక మన మిర్యాలగూడ కు ప్రభుత్వం ద్వారా టాక్స్ కట్టి తీసుకుని రావడానికి తెలంగాణ ప్రభుత్వం ద్వారా అనుమతి ఇప్పించడానికి తగు చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్ ని కోరామన్నారు. అదేవిధంగా ఆన్ లైన్ లో బుకింగ్ సౌకర్యం కల్పించాలని కోరామన్నారు. అక్రమంగా ఇసుక తరలిస్తున్న వారు అధిక ధరలకు ఇసుక అమ్మి సొమ్ము చేసుకుంటున్నారన్నారు. అందుకు వారు దానికి అవసరమైన ప్రయత్నం చేస్తానని చెప్పడం జరిగిందన్నారు.



## అంగరంగ వైభవంగా బలభీమాంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలు

## రథోత్సవంలో పాల్గొన్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి

కల్వకుర్తి డిసెంబర్ 16 వార్త మిర్రర్ ప్రతినిధి:-పురాతనమైన ప్రఖ్యాతిగాంచిన గొప్ప చరిత్రకలిగిన బలభీమాంజనేయ స్వామి దేవాలయాన్ని సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి 6 కోట్ల రూపాయల భారీ వ్యయంతో అద్భుతమైన పూర్తి(కృష్ణశిల)రాతి కట్టడంగా పునఃనిర్మిస్తున్నారు. మహబూబ్ నగర్ జిల్లా మహ్మదాబాద్ మండలంచౌదర్పల్లి గ్రామంలోనిఎంతో గొప్ప చరిత్ర కలిగిన మహిమలుగల్ల,పురాతనమైన ప్రఖ్యాతి గాంచినబలబీ మాంజనేయ స్వామి దేవాలయంలో స్వామి వారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి.ఈ దేవాలయాన్ని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,టాస్క్-సి.ఓ.ఓ. సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తన సొంత నిధులతో(దాదాపు 6 కోట్ల రూపాయలతో భారీ వ్యయంతోపూర్తిగా (కృష్ణశిల) రాతి కట్టడంగా పునఃనిర్మాణం చేపట్టారు.ఈ దేవాలయంలో ప్రతిఏటా డిసెంబర్ నెలలో వారం రోజులపాటు ఎంతో ఘనంగా జరిగే స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం ఉదయం తెల్లవారు జామున నిర్వహించిన రథోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమంతో రథోత్సవాన్ని ప్రారంభించారు.ఈ రథోత్సవంలో చౌదర్పల్లీ గ్రామంతో పాటు పరిసర గ్రామాల ప్రజలు కూడా పెద్ద ఎత్తున పాల్గొని రథోత్సవం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్న ఆలయ కమిటీ మెంబెర్స్ కృతజ్ఞతలు తెలుపుతూ ఏటా స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని,స్వామి వారి ఆలయాన్ని పునఃనిర్మించే భాగ్యం తనకు కలగడం అదృష్టంగా భావిస్తున్నానని ఆ స్వామి వారి ఆశీస్సులతో అందరు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నానని తెలియజేశారు .ఆలయ కమిటీ సభ్యులు, పండితులు మరియు గ్రామ ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ ఇంత గొప్పగా ఆలయ నిర్మాణాన్ని చేపట్టి దాదాపు 6 కోట్ల రూపాయల భారీ వ్యయంతో గొప్పగా ఆలయ నిర్మాణాన్ని పూర్తి చేస్తున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,టాస్క్- సి.ఓ.ఓ శ్రీ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారికిబల భీమాంజనేయ స్వామి వారి భక్తులందరి తరుపున చుట్టూ పరిసర ప్రాంత ప్రజల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ,వారికి పై స్వామి వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని,మరిన్ని గొప్ప కార్యాలు చేసే అవకాశం వారికి భగవంతుడు కల్గించాలని కోరుకుంటున్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు ,ఆలయ కమిటీ చైర్మన్ శ్రీ సుంకిరెడ్డి కృష్ణారెడ్డి గారితో పాటు కుటుంబ సభ్యులు సుంకిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి గారు,రాజేందర్ రెడ్డి,వేణుగోపాల్ రెడ్డి ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వర ప్రసాద్ రెడ్డి,సతీష్ రెడ్డి,రంజిత్ రెడ్డి, మరియు ఆలయ కమిటీ సబ్యులు గ్రామస్తులు ముఖుంద, భీమయ్య, చెన్నయ్య ,అనంద్, యాదయ్య ,తిరుపతయ్య, మహేందర్ ,హన్మంత్, కృష్ణయ్య,వెంకటయ్య,తుక్య నాయక్,రాజేందర్, పెంట్యా నాయక్, బీబ్యా నాయక్, రవీందర్, మాసయ్య, ఎంటయ్య మరియు గ్రామ ప్రజా ప్రతినిధులు,పండితులు పాల్గొన్నారు.

## ఫిలిం సెంట్రల్ సెన్సార్

## బోర్డు సభ్యురాలిగా శాలిని జాదవ్జి

శంకర్పల్లి ,డిసెంబర్:16(వార్త మిర్రర్)



ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యురాలిగా శాలిని జాదవ్ నియమితులయ్యారు. ఈ మేరకు జాతీయ సమాచార శాఖ రాష్ట్ర రీజినల్ అధికారి షిఫాలీ కుమార్ ఆమెకు నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా శాలిని జాదవ్ మాట్లాడుతూ మహిళల కోసం చేసిన సేవలను గుర్తించి ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యురాలిగా నియమించడం సంతోషంగా ఉందన్నారు. ఈ పదవి తన బాధ్యతను మరింత పెంచిందని ఆమె పేర్కొన్నారు. ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యురాలిగా జనహితం కోరే సినిమాలు రూపొందే విధంగా తనవంతు కృషి చేస్తానన్నారు. తాను మహిళల కొరకు చేస్తున్న సేవలకు తన భర్త ఎంతో సహకారం అందిస్తున్నారని అన్నారు. ఈ పదవికి వన్నె తెచ్చే విధంగా పనిచేస్తానని ఆమె పేర్కొన్నారు.



## ఉప్పల,రాధాకృష్ణ ట్రస్ట్ సేవలు చిరస్మరణీయం

### - మాజీ జెడ్పిటిసి.. దశరథ్ నాయక్

### - మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్.. ఉప్పల వెంకటేష్

కల్వకుర్తి డిసెంబర్ 16 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండల పరిధిలోని అన్మాస్ పల్లి గ్రామంలో ఉప్పల చారిట్రబుల్ ట్రస్ట్ మరియు జర్పుల రాధకృష్ణ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు చేయడం జరిగింది.ఉప్పల అఖిల్ బృందం కామినేని హాస్పిటల్ సహకారంతో గ్రామస్థులు 255 మంది వైద్య పరీక్షలు చేయించుకుని తగిన మందులు తీసుకోవడం జరిగింది. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం వల్లనిర్వాహకులకు మరియు వైద్యులకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్, ఉప్పల చారి ట్రబుల్ ట్రస్ట్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ పి ఎ సి ఎస్ చైర్మన్ గంప వెంకటేష్ కడ్తాల్ మండల మాజీ జడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్,వైస్ యంపిపి బావాండ్లపల్లి ఆనంద్,జోగు విరయ్య, కృష్ణయ్య, గ్రామ బి ఆర్ఎస్ అధ్యక్షుడు మహేష్ యాదవ్,కంబాల రమేష్,ప్రేమ్ కుమార్,శ్రీను,కొప్పు కృష్ణ, పాండు, వగ్గు మహేష్, కృష్ణ, కిరణ్ పాల్గొన్నారు.



## మరోసారి దాతృత్వాన్ని చాటుకున్న ముచ్చర్ల జనార్దన్ రెడ్డి

కల్వకుర్తి ఊర్కొండ డిసెంబర్ 16 వార్త మిర్రర్ ప్రతినిధి:- ఊర్కొండ మండల కేంద్రంలో రాచాలపల్లి కాల్య తండ కి చెందిన లక్ష్మణ్ నాయక్ అనారోగ్యంతో అకస్మాత్తుగా మరణించడం జరిగింది. ఊర్కొండ మండల నాయకులు ద్వారా ఈ విషయం తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర నాయకులు నాగర్ కర్నూల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు, కరాటి అసోసియేషన్ చైర్మన్, ముచ్చర్ల జనార్దన్ రెడ్డి వారి ఆత్మకు శాంతి కలగాలని తెలిపి తక్షణ ఆర్థిక సహాయం రూ"5000 రూపాయలు రాచాలపల్లి కాల్య తండ బీజేపీ నాయకుల ద్వారా మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రవి నాయక్, దేవేందర్ నాయక్, కిషన్ నాయక్, రమేష్ నాయక్, దాసు నాయక్, శివా నాయక్,ప్రయా మరియు కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.



## శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో హైదరాబాద్ ఏసిపి ప్రత్యేక పూజలు

శంకర్‌పల్లి, డిసెంబర్:16:(వార్త మిర్రర్)శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల 11 వ శతాబ్దానికి చెందిన శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో సోమవారం హైదరాబాద్ ఏసిపి విక్రమ్ దేవ్ కరుణ దంపతులు స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకం చేశారు. ప్రధాన అర్చకులు ఏసీపీ దంపతులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ చైర్మన్ గోపాల్ రెడ్డి ఏసీపీని స్వామివారి శేష వస్త్రంతో సన్మానించి స్వామి వారి చిత్రపటాన్ని బహూకరించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ ధనుర్మాసం ఆరుద్ర నక్షత్రం రోజున స్వామివారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు.



## ఇందిరమ్మ ఇళ్ల పథకం సర్వే ను ప్రారంభించిన కొండకల్ గ్రామ పంచాయతీ సెక్రటరీ ఎల్లయ్య

**దళితులు, బీసీలు, మైనారిటీలు, గిరిజనులు వంటి పేద వర్గాలకు గృహ నిర్మాణం అందించటం, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచటం ముఖ్య ఉద్దేశం**

**సర్వే లో ఎలాంటి అవకతవకలు జరగకుండా పూర్తిచేస్తాము**

శంకరపల్లి , డిసెంబర్:16:(వార్త మిర్రర్)మోకిల మరియు కొండకల్ గ్రామాల్లో గ్రామ పంచాయతీ సెక్రటరీ ఎల్లయ్య ఇందిరమ్మ ఇళ్ల పథకం సర్వే ను సోమవారం ప్రారంభించారు. మోకిల మరియు కొండకల్ గ్రామాలలో ఇంటింటికి తిరిగి సర్వే నిర్వహించారు. అనంతరం ఎల్లయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, ముఖ్యంగా దళిత బలహీన వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండే వసతిని కల్పించేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకంను ప్రారంభించారు.ఈ పథకం ద్వారా రాష్ట్రంలో నిరుపేద కుటుంబాలకు గృహాల నిర్మాణం చేపట్టబడుతోంది. ముఖ్యంగా, ఈ పథకం నడపడానికి బలమైన మద్దతు ఇచ్చేందుకు రేవంత్ రెడ్డి ప్రాముఖ్యతనిచ్చారు .ఈ పథకం ద్వారా దళితులు, బీసీలు, మైనారిటీలు, గిరిజనులు వంటి పేద వర్గాలకు గృహ నిర్మాణం అందించటం, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచటం లక్ష్యంగా ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ ఎల్లయ్య, సంతోష్, రాణి , తదితరులు పాల్గొన్నారు



## ఆంధ్రా మెడికల్ కాలేజీ విద్యార్థి డాక్టర్ ఎన్టీఆర్ వైద్య శాస్త్ర విశ్వవిద్యాలయ ఫుట్‌బాల్ జట్టులో ఎంపిక

విశాఖపట్నం వార్త మిర్రర్

ఆంధ్రా మెడికల్ కాలేజీ 2019 బ్యాచ్ (హౌస్ సర్జన్) విద్యార్థి శ్రీ జె. వి. రామంజనేయులు డాక్టర్ ఎన్టీఆర్ వైద్య శాస్త్ర విశ్వవిద్యాలయ ఫుట్‌బాల్ జట్టులో ఎంపికయ్యారని మేము ఆనందంతో తెలియజేస్తున్నాము. ఆయన, 2024 డిసెంబర్ 21 నుంచి 28 వరకు కేరళలోని కాలికట్ విశ్వవిద్యాలయంలో జరగనున్న దక్షిణ జోన్ ఇంటర్ యూనివర్శిటీ ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో పాల్గొనబోతున్నారు.ఈ సందర్భంగా, ఆంధ్రా మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ జి. బుచ్చిరాజు గారు మరియు ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ ఎమ్. ఎస్. ఎన్. పత్రుడు గారు శ్రీ జె. వి. రామంజనేయులు గారిని వారి ఎంపిక కోసం అభినందించారు. ఈ విజయం మా కాలేజీ మరియు మెడికల్ విద్యార్థులకు ఒక గర్వకారణంగా నిలుస్తోంది.ఈ సందర్భంగా, రాబోయే వైద్య విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఈ వార్త మరియు ఫోటోను మీ గౌరవనీయమైన ప్రచురణలో ప్రచురించాలని మేము అభ్యర్థిస్తున్నాము.



## డా. బిఆర్ అంబేడ్కర్ నేషనల్ అవార్డు అందుకున్న శంకర్‌పల్లి మండల వాసి

శంకర్‌పల్లి, డిసెంబర్:16:(వార్త మిర్రర్)డా బిఆర్ అంబేడ్కర్ నేషనల్ అవార్డు 2024 సంవత్సరమునకు గాను శంకర్‌పల్లి మండల మాసానిగూడ గ్రామానికి చెందిన మాల సంక్షేమ సంఘం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి మన్నెగూడెం వేణుగోపాల్ ఎంపిక అయ్యారు. ఈ అవార్డు న్యూ ఢిల్లీలో ఏర్పాటు చేసిన ఆల్ ఇండియా బహుజన రైటర్స్ 17 వ నేషనల్ కాన్ఫరెన్స్ లో భాగంగా బహుజన సాహిత్య అకాడమీ (బిఎస్ఏ) జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ, రాష్ట్ర అధ్యక్షులు ఎంఎం గౌతమ్, అవార్డు సెలక్షన్ కమిటీ మెంబర్ చొక్కంపేట ఆంజనేయులు చేతుల మీదుగా ఈ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా నల్లా రాధాకృష్ణ మాట్లాడుతూ ఎస్సి, ఎస్టీ, బిసి మైనారిటీల సాహిత్యాన్ని ముందుకు తీసుకుపోవడం కోసం బహుజన సాహిత్య అకాడమీ వారు ప్రతి యేటా ప్రజా సామాజిక ఉద్యమకారులకు, సంఘ సేవకులకు, కవులకు, రచయితలకు, స్వచ్ఛంద సంస్థలకు ఈ అవార్డును అందజేస్తున్నట్లు తెలియజేసారు. ఈ సదస్సుకి దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి సుమారుగా 500 మంది డెలిగేట్స్ హాజరైనట్లు తెలిపారు.అనంతరం మన్నెగూడెం వేణుగోపాల్ మాట్లాడుతూ తమను గుర్తించిన బిఎస్ఏ కమిటీ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అవార్డు రావడంతో తనపై మరింత భాధ్యత పెరిగిందని, అంతే కాకుండా భవిష్యత్తులో రెట్టింపు ఉత్సాహంతో ప్రజా ఉద్యమాలలో పోరాటం చేస్తామని తెలియజేసారు. కార్యక్రమంలో బిఎస్ఏ కార్యదర్శి విష్ణు వర్ధన్, బహుజన సాహిత్య అకాడమీ సభ్యులు పాల్గొన్నారు.




## పెంచిన కరెంటు ఛార్జీలు రద్దుచేయాలి కరెంట్ బిల్లులు దగ్ధం చేసిన సిపిఎం

విశాఖపట్నం వార్త మిర్రర్ రాష్ట్ర కూటమి ప్రభుత్వం ఈనెల నుండి పెంచిన కరెంట్ ఛార్జీలు రద్దుచేయాలని మాజీ ఎమ్మెల్సీ ఎం.వి.ఎస్.శర్మ డిమాండ్ చేసారు. సోమవారం సాయంత్రం హెచ్.బి.కాలనీ బస్ స్టాప్ వద్ద సిపిఎం 15, 16వార్డు శాఖల ఆధ్వర్యంలో కరెంట్ చార్జీల భారాలకు వ్యతిరేకంగా నిరసన తెలియజేసారు. అనంతరం కరెంట్ బిల్లులు దగ్ధం చేసారు. ఈ సందర్భంగా ఎం.వి.ఎస్.శర్మ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం అదానీతో చేసుకున్న ఒప్పందం వలన రాష్ట్రప్రజలపై కరెంట్ చార్జీలు భారీగా పెరుగుతున్నాయన్నారు. గత రెండేళ్ళ క్రితం వాడిన కరెంట్‌కు ఇప్పుడు ట్రూఅప్, ఇంధనపు, ఎఫ్‌పిపిపిఎ పేరుతో 18వేలు కోట్లు భారం వేసిందన్నారు. ప్రజల ఆమోదం లేకుండా అదానీ లాభాలకోసం భారాలు వేయడాన్ని ప్రజలు తిరస్కరించాలని పిలుపునిచ్చారు. ఆదానీతో చేసుకున్న విద్యుత్ ఒప్పందాలలో జగన్మోహన్‌రెడ్డి 1750కోట్లు ముడుపులు తీసుకున్నారని బట్టబయలు పడినా టిడిపి కూటమి ప్రభుత్వం ఆ ఒప్పందాలను రద్దుచేయలేదు సరికదా కనీసం జగన్మోహన్‌రెడ్డిని అరెస్టుకు కూడా పూనుకోలేదన్నారు. ఈ విద్యుత్ భారాలు భవిష్యత్‌లో భారీగా పెరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మద్దిలపాలెం జోన్ కార్యదర్శి వి.కృష్ణారావు, ఎం.ప్రదీప్, జి.వి.ఎన్.చలపతి, జి.ఎస్.రాజేశ్వరరావు, జి.వి.రమణ, కె.కుమారి, షరీఫ్, బేగం తదితరులు పాల్గొన్నారు.

## ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం మండల అధ్యక్షుడిగా శెట్టి సత్యనారాయణ



మందమర్రి డిసెంబర్ 16: వార్త మిర్రర్ ప్రతినిధి

జాతీయ ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ సంఘం మరియు అధ్యక్షునిగా శెట్టి సత్యనారాయణ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు సోమవారం బొల్లారం గ్రామంలో నిర్వహించిన ఫీల్డ్ అసిస్టెంట్ సమావేశంలో మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యదర్శిగా భోగి జ్యోతి కోశాధికారిగా బుక్యా భూమా కమిటీ సభ్యులుగా పుస్తే రవికుమార్, ధైనేని సత్యనారాయణ, దుర్గం రవికుమార్, నేండుగురి బాపు, గా గౌరవ అధ్యక్షులుగా లింగాల రాజేందర్, సలహాదారులుగా ఈద లింగయ్య లు ఎన్నికయ్యారు.



## ఎమ్మె గణేష్ ను సన్మానించిన మహేశ్వరం పిఎసిఎస్ సభ్యులు

మహేశ్వరం ప్రతినిధి వార్త మిర్రర్ డిసెంబర్ 16 : కో ఆపరేటివ్ సొసైటీస్ కు ట్రైనింగ్ ప్రోగ్రాం లు నిర్వహింప చేసే సంస్థ అయిన తెలంగాణ కో ఆపరేటివ్ యూనియన్ గన్ ఫౌండ్రీ హైదరాబాద్ వారి 8 వ బ్యాచ్ డిప్లొమా ఇన్ కో ఆపరేటివ్ మేనేజ్మెంట్ కంప్యూటర్ అప్లికేషన్స్ 2024 లో కోర్సు కు అందరు 38 మంది సొసైటీ ఉద్యోగుల తో పాటు రంగారెడ్డి జిల్లా మహేశ్వరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నుండి ఎమ్మె గణేష్ కోర్సు కు అప్లై చేసి సీటు పొంది శిక్షణ క్లాసులు హాజరై తుది పరీక్షలు అక్టోబర్ నెల 2024 లో రాసి 12-12-2024 న విడుదల అయిన ఫలితాల లో రాష్ట్ర స్థాయిలో రెండవ స్థానంలో ఉత్తీర్ణత సాధించారు . కావున వీరికి సొసైటీ అధ్యక్షులు మంచే పాండు యాదవ్ , వైస్ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి,డైరెక్టర్ లు కాడమోని ప్రభాకర్ , సంఘం సెక్రటరీ షాఫీక్, సిబ్బంది మరియు రైతులు , కో ఆపరేటివ్ యూనియన్ హైదరాబాద్ ప్రిన్సిపాల్ డాక్టర్ భూక్య వెంకన్న , హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు .



## భవిష్యత్ రాజకీయాలు యువతతోనే: కె ఎల్ ఆర్ తుక్కుగూడ కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ సంబురాలు మహేశ్వరం ఎస్సీ సెల్ నాయకులతో కిచ్చెన్న భేటీ.

తుక్కుగూడ ప్రతినిధి వార్త మిర్రర్ డిసెంబర్ 16 : దళితులకు అసైన్డ్, సీలింగ్ భూములు ఇచ్చిన ఘనత మాజీ ప్రధాని ఇందిరాగాంధీకే దక్కుతుందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి గుర్తు చేశారు.ఇటీవల యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో మహేశ్వరం నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా క్యారగారి శ్రీధర్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మర్యాదపూర్వకంగా కేఎల్ఆర్ ను యూత్ కాంగ్రెస్ నాయకులు తుక్కుగూడ కాంగ్రెస్ కార్యాలయంలో కలిసి సన్మానించారు.భవిష్యత్ రాజకీయాల్లో యువరక్తం నింపేందుకే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ , సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని కిచ్చెన్న తెలిపారు. ప్రజా సమస్యలపై అవగాహన పెంచుకుని ప్రభుత్వానికి, పార్టీకి వారధిగా పని చేయాలని యూత్ కాంగ్రెస్ నేతలకు లక్ష్మారెడ్డి సూచించారు.అన్ని వర్గాలతోపాటు ఎస్సీ, ఎస్టీలకు రాజ్యాంగబద్ధంగా రాజకీయ అవకాశాలు, ఉద్యోగ, ఉపాధి, ఆర్థిక సమానత్వం, రిజర్వేషన్లు ఇచ్చింది కాంగ్రెస్సే అన్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు, సోషల్ మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు కేఎల్ఆర్.పార్టీ ఇచ్చిన పదవిని బాధ్యతగా భావించి యూత్ కాంగ్రెస్ బలోపేతం చేస్తామని నూతన ఎస్సీ సెల్ అధ్యక్షులు క్యారగారి శ్రీధర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వరుణ్ రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వల్లపు సుభన్ యాదవ్, కొంతం సందీప్, మహేశ్వరం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లూరు రాజు సహా పలువురు నాయకులు పాల్గొన్నారు.



## శబరిమలలో ఇప్పటి వరకు ఎంత ఆదాయం వచ్చిందో తెలుసా..?

**- కేరళలో అయ్యప్ప నెలవైన శబరిమలకు భక్తులు పోటెత్తుతున్నారు. గత కొన్ని రోజుల నుంచి శబరిగిరులు మొత్తం అయ్యప్ప భక్తులతో కిక్కిరిసిపోతున్నాయి. అయితే ఈ ఏడాది అయ్యప్పను దర్శించుకునేందుకు వచ్చిన వారితో శబరిమల ఆదాయం భారీగా పెరిగింది..**

బరిమలలో మండల కాలం ప్రారంభం నుంచి భారీగా ఆదాయం పెరిగింది. గతేడాదితో పోలిస్తే సన్నిధానంలో రూ.22.76 కోట్లు పెరిగినట్లు ట్రావెన్‌కోర్ దేవస్వం బోర్డు అధ్యక్షుడు పీఎస్ ప్రశాంత్ విలేకరులకు తెలిపారు. డిసెంబర్ 14 వరకు 29 రోజుల్లో 22 లక్షల మంది అయ్యప్ప భక్తులు శబరిమలను దర్శించుకున్నారని, ఈ కాలానికి మొత్తం ఆదాయం రూ.163.89 కోట్లు ఆయన తెలిపారు. అరవణ (ప్రసాదం) విక్రయం ద్వారా రూ.82.67 కోట్లు, కానుకగా రూ.52.27 కోట్లు వచ్చాయి. అరవణ అమ్మకాల ద్వారా గత ఏడాది రూ.65.26 కోట్ల నుంచి రూ.17.41 కోట్లు పెరిగిందని, అదే గత ఏడాది ఇదే కాలంలో రూ.8.35 కోట్లు పెరిగిందని పేర్కొన్నారు. ఈ లెక్కల ప్రకారం ఇప్పటివరకు 22,67,956 మంది యాత్రికులు శబరిమలను దర్శించుకున్నారు. ఈ కాలానికి మొత్తం ఆదాయం రూ.163.89 కోట్లు.భక్తులకు దర్శనం సజావుగా సాగేందుకు కావాల్సిన అన్ని సౌకర్యాలు కల్పించామని, దేవస్వం బోర్డుకు సహకరించిన పోలీసులతో పాటు అన్ని శాఖలకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు దేవస్వోమ్ బోర్డు ప్రెసిడెంట్ పేర్కొన్నారు.ఇది కూడా చదవండి: %మీఖితీని బఏనివతీఎబతీస్త్ర%: జుకర్‌బర్గ్ వద్ద ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన లగ్జరీ వాచ్.. ధర తెలిస్తే మైండ్ బ్లాంకే..!యాత్రికుల రద్దీశబరిమలలో గత రెండు రోజులుగా వాతావరణం బాగానే ఉంది. ఆదివారం సెలవుదినం అయినప్పటికీ ఎలాంటి రద్దీ లేకుండా యాత్రికులు దర్శనం చేసుకున్నారు. వాతావరణంలో మార్పు వచ్చినా ట్రాఫిక్‌ను సమర్థంగా నియంత్రించడం వల్ల ట్రాఫిక్ అంతగా లేదని సమాచారం. యాత్రికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని కేరళ ఆర్టీసీ కూడా మరిన్ని సర్వీసులను ప్రారంభించింది. %ఖూ=ఃజ% కొత్తగా కోయంబత్తూర్, కుమళికి రెండు సర్వీసులు, తెన్కాశి, తిరునెల్వేలి, తేనిలకు ఒక్కొక్కటి చొప్పున ప్రారంభించింది. పంపా కేరళ ఆర్టీసీ బస్ స్టేషన్ నుండి సుదూర సేవలు అందుబాటులో ఉన్నాయి. యాత్రికులు వెబ్‌సైట్ ద్వారా లేదా వ్యక్తిగతంగా టిక్కెట్లను కొనుగోలు చేయవచ్చు.స్పాట్ బుకింగ్: శబరిమల ప్రవేశం వర్చువల్ క్యూ ద్వారా బుక్ చేసుకునే యాత్రికుల కోసం, ఆన్‌లైన్ బుకింగ్ దాదాపు పూర్తి చేసుకోవచ్చు. జనవరి వరకు ఇతర స్లాట్‌లు ఏవీ అందుబాటులో లేవు. దీనికి పరిష్కారంగా పంపా, ఎరుమేలి నుంచి స్పాట్ బుకింగ్ చేసుకోవచ్చు. యాత్రికులు సరైన గుర్తింపు పత్రాన్ని మాత్రమే తీసుకెళ్లాలి. వాహనాల పార్కింగ్‌లో కూడా కొన్ని మార్పులు ఉన్నాయి. ఫాస్ట్ ట్యాగ్ ఉన్న వాహనాలకు పంపాలో పార్కింగ్ అనుమతి ఉంటుంది. కానీ ఫాస్ట్‌ట్యాగ్ లేని వారికి పార్కింగ్ నిలిచిపోతుంది. ఇక్కడ నుండి మీరు కేరళ ఆర్టీసీ షటిల్ సర్వీస్ ద్వారా పంపాకు చేరుకోవచ్చు.

## గుడ్‌న్యూస్.. మరోసారి తగ్గిన బంగారం ధర.. హైదరాబాద్‌లో తులం ఎంతంటే.?

బంగారం, వెండి ధరలు నిత్యం మారుతూనే ఉంటాయి. ఒకరోజు పెరిగితే, మరో రోజు తగ్గుతుంటాయి. తాజాగా దేశంలో బంగారం, వెండి ధరలు క్రమంగా తగ్గుముఖం పడుతున్నాయి. దీంతో కొనేందుకు ఇదే మంచి సమయం అని నిపుణులు చెబుతున్నారు. మంగళవారం దేశ వ్యాప్తంగా నమోదైన ధరలు ఎలా ఉన్నాయో ఓసారి చూద్దాం..బంగారం ప్రియులకు గుడ్ న్యూస్ వచ్చింది. కొంతకాలంగా పెరుగుతూ దడ పుట్టించిన బంగారం ధరలు, ఎట్టకేలకు దిగివస్తున్నాయి. వరుసగా మూడు రోజులుగా తగ్గుతోంది. దీంతో బంగారం కొనేందుకు సరైన సమయం ఇదేనని నిపుణులు చెబుతున్నారు. ఇవాళ మంగళవారం రూ. 10 మేరకు బంగారం ధర తగ్గింది. దేశంలో వివిధ నగరాల్లో బంగారం ధరలు ఎలా ఉన్నాయో ఓసారి చూద్దాం..ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 71,540గా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 78,030గా నమోదైంది. ఇక కోల్‌కతాతో పాటు చెన్నై, ముంబై, బెంగళూరు, హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 71,390గా నమోదవ్వగా, 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 77,880గా ఉంది.వెండి ధరలు ఇలా.